నమ్మకమైన పాత దంపుడుబియ్యం మరబియ్యంనకు
శ్రీవిజయరైస్‌కంపెనీ
గవర్నరుపేట, విజయవాడ-2. ఫోన్ నెం.704

Regd. No. M. 1118

నంపుటం 48 సంచిక 246

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ-2

301412

శనివారం 9-12-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

గోవా వ్యవహారంలో భద్రతామండలి జోక్యానికి పోర్చుగీసు మొర

భారతదేశం బలాత్కారంగా గోవాను కాజేయచూస్తున్నదని గగ్గోలు

అంతర్జాతీయ పరిశీలకులద్వారా సరిహద్దు సంఘటనల నైజాన్ని తెల్పాలని ప్రతిపాదన

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 8:

బలప్రయోగంద్వారా గోవాను విలీనం చేసుకోవాలని భారత దేశం ప్రయత్నిస్తున్నదనీ, తదనుగుణంగా ప్రచారంచేస్తున్నదనీ పోర్చుగల్ భద్రతామండలికి వ్రాసిన లేఖలో ఆరోపించింది.

భద్రతామండలి అధ్యక్షుడు శ్రీ ఖమర్‌కాట్‌ఫీ (సంయుక్త అరబ్ రిపబ్లిక్)కు పోర్చుగల్ ప్రతినిధి సెన్‌హోర్ వాస్కోవియీరా తమ ప్రభుత్వాదేశంపై పంపిన ఈ లేఖ వ్రాస్తూ భారతదేశపు నిష్కారణ దురాక్రమణకు పోర్చుగల్ బలియౌతున్నదని అన్నారు.

ఈ లేఖలో ఆయన ఇలా వివరించారు:

'పోర్చుగీసు ప్రాంతమైన గోవాను విలీనం చేసుకోవటంలో సైనిక బలాన్ని వినియోగించే అవకాశం లేకపోలేదని భారతప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని పోర్చుగల్ ప్రతినిధి బృందం సకాలంలో భద్రతామండలి దృష్టికి తీసుకొని వస్తున్నది.'

'గత కొద్దిరోజులుగా పోర్చుగీసు ప్రభుత్వానికి చేరుతున్న సమాచారం ఈ విషయాన్ని ధృవపరుస్తున్నది. గోవా ప్రాంతీయ జలాలవద్ద నిజానికి భారతీ నౌకాదళాలు విహరిస్తుండటం కనిపించింది.'

'గోవాపై బాడిసే పథకంలో రియుద్ధ నౌకలు 'మైసూర్' నౌక విమాన వాహకనౌక విక్రాంత్ లు ఉన్నాయి.'

'విమానాలనుండి బాంబులు వర్షించటంకూడ ఈపథకంలో ఒక భాగం. 7 వ తేదీన భారత పార్లమెంటులో రక్షణమంత్రి ప్రసంగిస్తూ 'గోవా పరిణామాలదృష్ట్యా విమానబలాలను సన్నద్ధంగా ఉండమని' హెచ్చరించినట్లు చెల్లించారు. ఇందుకుగాను భారత్ విమానదళాలను కేంద్రీకరించటం జరిగింది.'

'భారీఎత్తున భారతపై ప్రాణాలను తరలిస్తున్న సమాచారంకూడ పోర్చుగల్ ప్రభుత్వాన్ని కలతపరిచింది. సరిహద్దులకు సేవలను తీసుకువెళ్ళటానికి రైళ్ళను సేకరించటం జరిగింది. సరిహద్దుప్రాంతాలలో దాదాపు 30 వేలమందికి పైబడిన పాయుధదళాలతో పెద్ద వ్యూహాలు నిర్మించారు.'

'ఇదిలా ఉండగా ఈనెల 7 వ తేదీన వ్యాపారికనౌకలమానం 8-15 గంటకు '773' మార్కుగల సేవలను తీసుకొని వెళ్ళే భారతవిమానం డమాన్‌దగ్గర పోర్చుగల్ ప్రాంతంలో ప్రవేశించి చాలకిందుగా ఎగురుతూ వెళ్ళింది.'

'అదేరోజు సదయ్యాను ండి గోవాకు పరుకులను ప్రయాణీకులను తెస్తున్న పోర్చుగీసు సరుకుల నౌక 'ఎరియో'పై ఒక భారతసైనిక విమానం చక్కర్లుకొట్టింది.'

అదేరోజున ఫక్‌క్విరీ ఫొటో అనే పోర్చుగల్ గ్రామంపై భారతభూభాగం నుండి మరతుపాకీ కాల్పులు జరిగాయి.

ఇక గోవాకూ పోర్చుగీసు ప్రభుత్వానికీ వ్యతిరేకంగా భారతి పత్రికలు, రేడియో, తదితర వార్తా ప్రసారసంస్థలన్నీ అసత్యారోపణల ప్రచారాన్ని తీవ్రంగా ప్రారంభించాయి.

'పోర్చుగీసు ప్రాంతంలోని పరిస్థితులపైన పోర్చుగీసు అధికారుల ప్రవర్తనపైనా విపరీతంగా పరువు నష్టం కలిగించే ప్రకటనలు ప్రారంభమైనాయి.'

"ఈ అసత్యారోపణలను ఆధారంగా తీసుకొని ఈనెల 7 వ తేదీన భారతప్రధాని 'గోవా సరిహద్దు సమీప ప్రాంతాలలో భారతి సైనికదళాన్ని పటిష్టం చేశామని, నా నిర్ణయం అమలుజరుగుతూ ఉంది' అని న్యూఢిల్లీలో ప్రకటించారు."

'పై వాస్తవాలను భద్రతామండలి సభ్యులదృష్టికి తీసుకొనివస్తూ పోర్చుగీసు ప్రభుత్వం ఈ క్రింది అంశాలను ఉద్ఘాటించ దలచింది.'

1. తీవ్రగురాక్రమణ చర్యలతో పోర్చుగీసు ప్రాంతాన్ని అతిక్రమించాలు జరిగాయి.

2. గోవా ప్రాంతంలో అంతరంగిక పరిస్థితి ప్రశాంతంగా ఉంది. భారతి దేశపు నిందారోపణలు పూర్తిగా నిరాధారాలు.

3. ముందుగా పథకంవేసుకున్న దురాక్రమణను సమర్థించుకునేందుకు తగిన ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించటానికి ఈ నిందారోపణలు ఉద్దేశింపబడ్డాయి. ఇది అందరికీ తెలిసినఎత్తుగడే.

4. భారతదేశం రెచ్చగొట్టి పోర్చుగీసు అధికారులు సమాధానం ఇవ్వకపోవటానికి కారణం సంఘటనలను నివారించి తమ శాంతిలక్ష్యాన్ని సుస్పష్టం చేయటానికీ, సంఘటనల బాధ్యతల పూర్తిగా ఎవరిదో నిరూపించటానికీ మాత్రమే, సైనిక, నౌకా, విమానదళాల కేంద్రీకరణకు అవకాశం ఏమిటంటే విదేశప్రాంతాలను ఆయుధ బలప్రయోగంద్వారా స్వాధీనం చేసుకోవాలనే భారతిలక్ష్యం మాత్రమే' అని పోర్చుగల్ ప్రతినిధి తమలేఖలో వివరించారు.

ఈ పరిస్థితులలో, జరుగనున్న దురాక్రమణకు తావు లేకుండా చేయటానికి పోర్చుగల్ తటస్థ పరిశీలకులను పంపాలని ప్రతిపాదిస్తున్నట్లు ఈ ప్రకటన వెల్లడించింది.

సింగరేణిగనుల అభివృద్ధి

కేంద్రప్రభుత్వం అసక్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 7: సింగరేణి కొనిరీలలో రు 20 కోట్లు పెట్టుబడి పెట్టి గనులను అభివృద్ధిచేయాలని, అధిక సంఖ్యాక వాటాను తీసుకొని అధిపత్యాన్ని సంపాదించాలని భారత ప్రభుత్వమువారు అభిప్రాయ పడుతున్నట్టు నేడు శాసనపరిషత్‌లో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య చెప్పారు. ఆ విషయం పరిశీలనలో వుందని అన్నారు.

అగ్నిప్రమాదాలు

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. రమణ ప్రశ్న సమాధానమిస్తూ 195-59 లో 3195 అగ్నిప్రమాదాలు సంభవించాయనీ, వీనివలన రు 82,19,723 వుండవచ్చని అన్నారు. రు 7,49,649 లు బాధితులకు చెల్లించబడిందని అన్నారు.

ప్రాథమిక పాఠశాలల స్వాధీనం

1755 మిషన్ 9893 సహాయ ప్రాథమిక పాఠశాలలను స్వాధీనము చేసుకున్నట్టు, ఇంకా 1664 మిషన్ 679 నాన్‌మిషన్ పాఠశాలలను స్వాధీనము చేసుకోవలసి వుందని విద్యామంత్రి తిరుపున శ్రీ పి. రంగారెడ్డి నేడు శాసన పరిషత్‌లో శ్రీ శ్రీరామమూర్తికి తెలియజేశారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రాత్రి తరగతులు నిర్వహించే కళాశాలలు లేవనీ వీనిని ప్రారంభించేవిషయం విశ్వవిద్యాలయంవారి పరిశీలనలో వుందని మంత్రి అన్నారు.

హైదరాబాద్, డిశెంబరు 7: విశ్వవిద్యాలయాలు కేంద్రమునుంచిగాని, విరాళాల సంఘంనుంచిగాని అప్పచేయుటకు అధికారం కల్పించేబిల్లును ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్ ఆమోదించింది.

గురులింగిరి భానాతో పాత్రలు తోముతున్న తారాసింగ్.

ఆత్మరక్షణకే కటాంగాలో సమితి బలప్రయోగం

థాంట్ హామీ: స్మాక్ ఆరోపణ ఖండన: బ్రిటన్‌చే సమితిబాంబులు సప్లయ్

ఐక్యరాజ్యసమితి, (న్యూయార్క్), డిసెంబరు 9:

కటాంగాలో సమితి దళాలు జెనీవా ఒప్పందాన్ని ఉల్లంఘించినవని బెల్జియమ్ విదేశాంగమంత్రి శ్రీ పాల్-హెన్రిస్పాక్ చేసిన ఆరోపణలను శ్రీ థాంట్ ఖండిస్తూ ఆత్మరక్షణకు, శాంతిభద్రతలరక్షణకుమాత్రమే అవసరమైన బలప్రయోగం చెయ్యవలసిందని కటాంగాలోని సమితి దళాలకు గట్టి ఉత్తరువులు జారీ చెయ్యబడినవని, వాటి నవి తు. చ. తప్పకుండా పాటిస్తున్నవని తెలియజేశారు.

వెయ్యిపౌనుల బాంబులు రెండు డజనులను సమితిదళ వినియోగార్థం విక్రయించ బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించింది. కటాంగాలో భారతీయులు నడుపుతున్న కానబెరా యుద్ధ విమానాలలో వీటిని పెట్టుతారు. ఇంతవరకు ఈ విమానాలు పోరాటంలో మరతుపాకులను, శితిఘ్నులను మాత్రమే వినియోగిస్తున్నవి.

బాంబుల సప్లయిపై పరతుల గురించి సమాధానం కుదిరినట్టు బ్రిటిష్ ప్రతినిధి తరమూ, సమితీ నిన్న ప్రకటించినవి. దొంగబాటుగావచ్చి దాడిచేసే విమానాలనుంచి రక్షణకు ఈ బాంబులు ఉపయోగించ బడలవనే హామీ బ్రిటన్‌కు యివ్వబడినట్లు ఇంతికుముందు వార్తలు వచ్చినవి.

సమితికి ఉదారంగా సహాయపడుతున్నందుకు బ్రిటన్‌కు సమితి తిరుపున శ్రీ థాంట్ కృతజ్ఞత తెల్పారు.

ప్రజలపైన బాంబులు ప్రయోగించకపోవడం, కటాంగాపై ప్రస్తుతం తీసుకొంటున్న చర్యలలో, అదేనా అత్మరక్షణార్థం వినియోగించడం బ్రిటన్ అభిమతమే వున్నట్లు బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ జాన్‌రిస్సెల్ ఇంతకుముందు లండన్‌లో ఒకగోష్ఠిలో తెలియజేశారు.

గోవా అంతర్జాతీయ వాదుల నిర్బంధం

పోలీస్ సేపన్లపై దాడి: వంతెనలు విధ్వంసం: వార్తాప్రసార సౌకర్యాల విచ్ఛిత్తి

బొంబాయి, డిసెంబరు 9:

గోవాలో నియుక్తుకావడ్డ డిసెంబర్ 4 వ తేదీన అజాద్ గోమంతక్ దళ్ 'యుద్ధమండలి'సమావేశంలో 'సాలజార్ ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి గోవావ్యాప్తంగాతిరుగుబాటుచేయాలి' అని నిర్ణయం జరిగినట్లు అజాద్ గోమంతక్ దల్ అధ్యక్షుడు శ్రీ వి. ఎన్. లవాండే నేడు బెల్గాంలో వెల్లడించారు.

తమ వలంటీరు గోవాలోని వారాప్రసారాలను, రహదార్లనూ పాక్షికంగావిచ్ఛిత్తి చేసినట్లుఆయనఅన్నారు. తమ వలంటీర్లు తింతీగల వనేకచోట్ల తెంచివేశారనీ, అనేక బిడీలను ప్రేల్చివేశారనీ ఆయన వివరించారు. తమ కార్యకర్తలలో 15 మందిని గోవా అధికారులు అరెస్ట్‌చేశారంటూ వారిలో కొంతమంది దళ సమాచారాలను భారతప్రాంతానికి పంపుతూ ఉండేవారన్నారు. గోవాలోఉన్న విప్లవ దళాలుకాక విక్షణాన అయినా గోవాలో ప్రవేశించటానికి మరి 500 మంది సన్నద్ధంగా ఉన్నారని ఆయన వెల్లడించారు.

గోవా జాతీయవాదులు గత కొద్దిరోజులలో ఆరు పోలీసుస్టేషనులపై దాడిచేశారనీ, మూడు రైలుస్టేషనులను ప్రేల్చివేశారనీ గోవా విముక్తిదళ ప్రతినిధి శ్రీ రమేశ్ సంఖ్వి నేడు రాజ్‌కోటలో వెల్లడించారు.

గోవా విప్లవదళాలూ, అధికారులకూ అనుదినమూ ఘర్షణలు జరుగుతున్నాయనీ, వీనిలో పోర్చుగీసు అధికార్లకు చాల ప్రాణనష్టం సంభవించిందనీ, కరుగు విప్లవకారులు మరణించారనీ ఆయన వెల్లడించారు.

డబోలీం విమానాశ్రయంలో రెండు చిన్న విమానాలు నేడు దిగాయని తెలుస్తున్నది. వివరాలింకా అందలేదు.

టేర్‌ఖోల్ గ్రామాన్ని సైనికంగా వినియోగించుకోవటానికి గాను పోర్చుగీసు అధికార్లు ఆ గ్రామపెద్దను 150 మంది గ్రామీణులనూ బలవంతంగా ఖాళీచేయించారు. అయితే ఈ గ్రామీణులు ఇంకా సరిహద్దుదాటి భారతప్రాంతంలో ప్రవేశించలేదు. పోర్చుగీసు అధికార్లు వారిని సరిహద్దు దాటనివ్వలేదని ఢిల్లీ అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

సరిహద్దులవద్ద ఆరుమైళ్ళ కాకకాపలాకేంద్రాన్ని పోర్చుగీసువారు ఏర్పాటుచేస్తున్నారు. ఇబ్రహీంపూర్ వద్ద ఒక అదనపు శ్వేతదళాన్ని నియోగించారు.

పోర్చుగీసువారు తమబలాల పెంచుతున్నా బలాలలోమాత్రం నిరుత్సాహం వెదుకుతున్నదని తెలుస్తున్నది.

డయ్యూలోకి ఒక సత్యాగ్రహదళాన్నే కాక సాయుధ వలంటీర్లను కూడా పంపటానికి పథకం వేస్తున్నామనీ, అయితే తుదినిర్ణయం చేయబోయే ముందు శ్రీమతి అరుణాసఫాలీని సంప్రతించనున్నామనీ డయ్యూ విముక్తి ఉద్యమఅధ్యక్షుడు శ్రీ బిమన్ మేహతా నేడు రాజ్‌కోట్‌లో వెల్లడించారు.

డయ్యూకు 14 మైళ్ళ దూరానగల ఉన్నాలో డయ్యూ విముక్తిసంఘం, జాతీయ కార్యకర్తలూ సమావేశమై భవిష్యద్భృశకాన్ని నిర్ణయించగలరని ఆయన అన్నారు.

డామన్ సరిహద్దునగల భారతి కాపలా కేంద్రాలకు అదనంగా రాష్ట్ర రిజర్వుపోలీసు దళాలను పంపించారని అవసర పరిస్థితిలో సరిహద్దుపై వ్రాలటానికి సిద్ధంగాఉండమని ప్రత్యేక రిజర్వుదళా లన్నిటికీ ఆదేశాలిచ్చారని అహమ్మదాబాద్ వార్తలు వెల్లడించాయి. ప్రత్యేక రిజర్వుదళ ఉన్నతాధికార్లు డామన్ సరిహద్దునగల వంతెనకు వచ్చి కాపలాకేంద్రాలను తనిఖీ చేశారు.

డామన్ సరిహద్దు ప్రాంతాలలో గోవా విముక్తిదళం వలంటీర్ల సేకరణ కార్యక్రమాన్ని తీవ్రతరం చేసింది.

బొంబాయిలోకూడా వందలాది వలంటీర్లను సేకరించటం జరిగిందని గోవా రాజకీయ మహాసభ కార్యదర్శి శ్రీ జార్జిఫర్నాండెజ్ నేడు వెల్లడించారు. తగు సమయంలో ఈ కార్యకర్తలు నిర్దిష్ట ప్రదేశాలనుండి పోర్చుగీసు అధీనప్రాంతాలలో ప్రవేశిస్తారు.

సాలజార్ అధిపత్యాన్ని తుదముట్టించటానికి వెంటనే సైనికచర్య తీసుకోవాలని భారతప్రభుత్వాన్ని గోవారాజకీయ మహాసభ కేంద్రసంఘం నేడు అర్థించింది.

బలప్రయోగం కూడదు: అమెరికా అభిప్రాయం

వాషింగ్టన్, డిసెంబరు 8: 'గోవా విషయంలోగల భారత్-పోర్చుగల్ వివాదం బలప్రయోగంద్వారా పరిష్కృతం కాదగిన సమస్య కాదని అమెరికా అభిప్రాయపడుతున్నది' అని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ నేడొక పత్రికా సమావేశంలో అన్నారు.

యుద్ధంద్వారా ఈ సమస్య పరిష్కరించే అభిప్రాయంలేదని ఉభయ దేశాలూ సూచిస్తే తాము హర్షించగలమని ఆయన అన్నారు.

గోవాలో ఏమి జరుగుతున్నదో ఖచ్చితమైన సమాచారం అమెరికాకు అందలేదని, అయినా ఈ పరిస్థితిలో నేడు గోవాపై వ్యాఖ్యానించి పరిస్థితిని జటిలం చేయాలని అమెరికా కోరటం లేదని ఆయన అన్నారు.

భారత్-చైనా సరిహద్దు విషయంలో అమెరికా భాంతాభిప్రాయాన్ని బలపరుస్తున్నదని, ఈ సరిహద్దులను ఎల్లప్పుడూ భూమిపై నిర్ణయించక పోయినా న్యాయరీత్యా ఖచ్చితంగా నిర్ణయమై ఉన్నాయనీ, ఉభయదేశాల మధ్యా మెక్‌మాహన్ రేఖను సరిహద్దుగా ప్రపంచమంతా గుర్తించిందనీ శ్రీ రస్క్ అన్నారు.

గోవాలోకి డిసౌజా ప్రవేశం

బొంబాయి, డిసెంబరు 8: గోవా కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీమతి లారా డిసౌజా నేటి ఉదయం 11-30 గంటకు మజారీవద్ద సరిహద్దుదాటి గోవాలో ప్రవేశించారని ఇక్కడికి వార్త లందాయి. మజారీవద్దగల పోర్చుగీసు అధికార్లు ఆమె సామాన్లను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత గోవాలో ప్రవేశించనిచ్చారు. ఆమె అక్కడ గోవా వీరోత్సవాలు నిర్వహించి స్వాతంత్ర్య పోరాటాన్ని పోత్సహించనలరు.

గోవా పరిస్థితిని పరిశీలించి వలంటీర్లను సరిహద్దులు దాటించే అవకాశాలు పరిశీలించటానికి, సరిహద్దు ప్రాంతాలలో విముక్తిఉద్యమాన్ని తీవ్రతరం చేయటానికి గోవా జాతీయ ఉద్యమ సంఘం అధ్యక్షురాలు నేడు బెల్గాంకు బయలుదేరారు.

ఇదిలా ఉండగా పోర్చుగీసు అధికారులు గోవా పౌరులపై బీభత్సకాండను తీవ్రతరం చేశారనీ, యుద్ధసన్నాహాలు జోరుగాసాగిస్తున్నారనీ, విప్లవదళాలు పోర్చుగీసు చర్యలను ఎక్కడికక్కడ ప్రతిఘటిస్తూ గోవా విముక్తి పథకాలు రూపొందిస్తున్నాయనీ ఇక్కడికి వార్తలందాయి.

కొత్త సేనలు సేకరించే యత్నంలో వైఫల్యం పొందటంతో పోర్చుగీసు అధికార్లు ప్రతి గోవన్ కుటుంబమూ ఒక్కొక్కరిని సేవలోకి పంపాలని ఆదేశించినట్లు తెలుస్తున్నది.

ఎన్నిఆశలు పెట్టినా సేవలో చేరటానికి ఆశ్చర్యమంది ముందుకు రావటం లేదు.

గోవా కు వెళ్ళి అన్నిరోడ్లపైగల అన్నిబ్రిడ్జీలవద్దా, తూములవద్దా పోర్చుగీసు వారు రక్షణ పథకం చేశారు. ఏ క్షణానపడితే ఆ క్షణాన వాటిని బద్దలుచేయటానికిసిద్ధంగా ఉన్నారు. గోవన్ రాజకీయ కార్యకర్తలను, అనుమానంఉన్న ప్రతివారినీ విచక్షణారహితంగా అరెస్ట్ చేస్తున్నారు. ప్రేలుడు పదార్థాలకోసం ఇల్లిల్లూ గాలిస్తున్నారు.

అనేక విదేశీ పత్రికా విలేఖరులు గోవాకు వచ్చారు, వారివీడల అధికారులు అతిశ్రద్ధవహించి కార్డులో అటూ ఇటూ తిప్పుతున్నారు.

పోర్చుగీసు అధికారులకు తమ సివిల్ ఉద్యోగులు, పోలీసులు, సైనికులపై అనుమానాలు జాస్తికావటంతో ముఖ్య అధికారుల విషయంలో గట్టిభద్రతా చర్యలు తీసుకుంటున్నారు.

గోవా గనులలో పనిచేసే కార్మికులు మూకఉమ్మడిగా భారత్‌లో ప్రవేశించవచ్చనీ, అందువల్ల గోవన్ ఆర్థికవ్యవస్థ దెబ్బతింటుందనీ భయపడుతున్న పోర్చుగీసు అధికార్లు కార్మికులను భారతదేశానికి వెళ్ళివ్వకుండా చర్యలు తీసుకుంటున్నారు.

శాంతి దూతగా గోవా ప్రవేశం

డిసౌజా ప్రసంగం

గోవా విముక్తి ఉద్యమానికి ప్రోత్సాహం ఇవ్వటానికిగాను శాంతిదూతగా గోవాలో ప్రవేశిస్తున్నాను అని బొంబాయి ప్రజల్ కాంగ్రెస్ గోవా కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీమతి డిసౌజా నేడు మజారీవద్ద జరిగిన ఒక పెద్ద బహిరంగసభలో అన్నారు.

కాన్పూర్‌కు చెందిన ప్రముఖ కాంగ్రెసువాదు లక్షేలు ప్రమెను మజారీ వరకూ అనుసరించివచ్చారు.

అతిరువాతి శ్రీమతి డిసౌజా గోవాలో ప్రవేశించారు.

డిసౌజా అరెస్ట్

గోవా సరిహద్దున గల పోలెంవద్ద డిసౌజా అనే పేరుగల ఒకస్త్రీని అరెస్ట్ చేసినట్లు సముద్రాంతర పోర్చుగీసు ప్రాంతాల శాఖ నేడొక్కడ ప్రకటించింది. భారత్‌లోని పోర్చుగీసు ప్రాంతాలవాసులు సంతికాలు చేసినమిత్తం 'గోవా విముక్తి' కావాలని ఆర్థించే విజ్ఞాపన పత్రాలు ఆమెవద్ద ఉన్నాయని ఈ ప్రకటన వెల్లడించింది.

కొందరు భారతీయులు కూడా గల ఒక గుంపుకు ఆమె నాయకత్వం వహిస్తున్నదని ఈ ప్రకటన వివరించింది.

పోలెంవద్ద గల పోర్చుగీసు పోలీసు కేంద్రంపై లక్ష్యంచేసి భారతప్రాంతానగల బలాలు మరతుపాకీ కాల్పులు సాగించినవని సముద్రాంతరశాఖ వేరొక ప్రకటనలో వెల్లడించింది.

"వేతనాల స్కేళ్ళు మరి మార్చడానికి వీల్లేదు"

ఆర్థికమంత్రి స్పష్టీకరణ; విలీనంవల్ల కలిగిన దుస్థితిని పరిశీలిస్తామని హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిశెంబరు 8: ప్రస్తుత ఆర్థికపరిస్థితుల దృష్ట్యా, ఎన్. జి. ఓల వేతనాల స్కేళ్ళను మళ్ళీ మార్చవీలు లేదనీ రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసన పరిషత్తులో వెల్లడించారు.

అయితే కనీసవేతనంలో కరువుభత్యాన్ని కలపడంవల్ల గడ్డు పరిస్థితులు ఏర్పడినట్లయితే, అటువంటి వేతనాలను తిరిగి మార్చ అవకాశాన్ని' పరిశీలిస్తామని ఆర్థికమంత్రి హామీ ఇచ్చారు.

సభ్యులు శ్రీ ఎస్. రామకృష్ణయ్య ప్రశ్నకు మంత్రి జవాబు కెలుతూ, సమిష్టిబృంది మండలితోను, ఉద్యోగుల సంఘాల ప్రతినిధి వర్గాలతోను సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరమే కరువు భత్యాన్ని కనీసవేతనంలో విలీనంచేయాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చిందని, దీనివల్ల సంబంధమయిన సదుపాయాలు ఎక్కువచేయాలని, కరువు భత్యాన్ని పూర్తిగా విలీనం చెయ్యాలని ప్రతినిధి వర్గాలు కోరాయని వివరించారు.

ఆదేసభ్యుని మరొకప్రశ్నకు సమాధానమిస్తూ, వేతన నిర్ణయ వ్యవహారం ముగిసి, మార్పుచేసిన వేతనపు స్కేళ్లు అమలుచేసేందుకు ఆయే వ్యయాన్ని అంచనా వేసినతరువాత, ఉద్యోగపరిషత్తులు, శాసనసభ్యులకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.

కనీస వేతనంలో కరువు భత్యాన్ని విలీనం చేయాలని ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసిందని శ్రీ కొల్లా వెంకయ్య ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలియజేశారు.



శిక్షా మతగురువులు విధించిన శిక్షప్రకారం-న్యూఢిల్లీ గురుద్వారావద్ద పాదరక్షలు తుడుస్తున్న అకాలీదళ నాయకుడు మాస్టర్ తారాసింగ్.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం: 53/CN/61/5-12-61

ఇంజనీర్-ఇన్-చీఫ్, దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8, వారు క్రింద వివరించిన పనులకు వేరు వేరుగా సీలు వేసిన టెండర్లను 1962 జనవరి 10 వ తేదీ బుధవారం మ॥ 1 గం. వరకు దాఖలుచేయ గోరుచున్నారు.

పని పేరు	పనియొక్క సుమారు రొకు విలువ	ఎర్నెస్టు సొమ్ము	టెండరు ఫారం ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము
1. సెంథపూరీ & బొమ్మిడిమధ్య గల రైలుమార్గంబంటమార్గం చేయుటకు - చేయవలసిన మట్టిపని & సర్వీసురోడ్డులు	రు.	రు.	రు.	
1) మీరపూరీ నుండి తొంగనూర్ వరకు రీచ్ I (చేరి) అనగా మైలు 170/1700' వరకు	1190000	20000	10	పన్నెండు నెలలు
2) రీచ్ II తొంగనూర్ నుండి(చేర్పుక) బొమ్మిడి వరకు170/1700మైలు నుండి బొమ్మిడి వరకు	1020000	20000	10	పన్నెండు నెలలు
2. చెరంబూర్ క్యారేజ్ పనుల అభివృద్ధికై (1) చేయదలచిన వర్క్స్ మేనేజరుయొక్క ఆఫీసు (2)స్టోర్ షెడ్డు&(3) రోలింగ్ కమ్-సైకిల్ షెడ్ పనులు	116000	2900	10	తొమ్మిది నెలలు
3. సూరారెడ్డిపాలెము-ఉప్పుగుండూరు లమధ్య గులక/ ఇసుక కంకర సరఫరా	234200	5855	10	తొమ్మిది నెలలు

పైన తెలిపిన విధముగా ధర పత్రము సొమ్మును ముందుగానే చీఫ్ కాషియర్, దక్షిణ రైల్వే, పార్కు టౌన్, మద్రాసు-3, వారికి 1962 జనవరి 6 వ తేదీ శనివారం మ॥ 12 గంటలలోగా చెల్లించి. పొందిన రశీదును టెండరుతో తప్పక జతపర్చి పంపవలెను.

టెండర్లు 1962 జనవరి 10 తేదీ బుధవారం సా॥ 3 గంటకు తెరువబడును.

టెండరుతోపాటు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును తప్పక జత పరిచి పంపవలెను. ఇదివరకే పంపియున్నచో, ఏ పనికై పంపబడినదియు రెఫరెన్సు నెంబరుతోటి స్పష్టముగా తెలుపవలెను.

ఇతర వివరములు, టెండరు ఫారములు కావలసినవారు టెండరు ఫారం పెట్టుబడితోటికి రు. 10/-వంతున చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కు టౌన్, మద్రాసు-3, వారికి గాని లేదా దక్షిణ రైల్వేమీది మరే స్టేషను మాస్టరుకు గాని 1962 జనవరి 6 వ తేదీ శనివారం మ॥ 12 గంటల లోగా చెల్లించి, పొందిన రశీదును హాజరుపరచి, ఇంజనీర్-ఇన్-చీఫ్, దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8, వారినుండి సదరు ఫారములను పొందవచ్చును. యీ ఫారములు యితరులకు మార్చుకూడదు. వీనికి చెల్లించిన సొమ్ము తిరిగి జమరాదు.

టెండరు నోటీసు

నెల్లూరు జిల్లాపరిషత్ యాజమాన్యమున నుండు పాఠశాలలకు 1961-62 సంవత్సరములో కావలసిన ఫర్నిచరు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు తే. 20-12-61 ది మ॥3 గంటలలోగా ఈ ఆఫీసుకు చేరునట్లు పంపవలెను.

పూర్తి టెండరు వివరములు రు.3 లు చెల్లించి యీఆఫీసునుండిపొందవచ్చును

(సం) బి. లక్ష్మీనారాయణ,
సెక్రటరీ,
జిల్లాపరిషత్, నెల్లూరు.

జయపూరు అడవి కలప వగైరా మరు వేలము నోటీసు

1961-62 సంవత్సరములో సారంగపూరు, కోటపాడు రేంజిలలో విక్రయింపబడని కలప, చిల్లర అడవి ఫలసాయము లాట్లు, చిట్టడవి కూపులు 1961 డిసెంబరు 18, 19, 20 తేదీలలో జయపూరు డివిజన్ డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసు వద్ద మధ్యాహ్నము 12 గంటల నుండి మరొకమారు బహిరంగ వేలములో విక్రయింపబడును. ఇతర వివరములకు యీ క్రింది సంతకముదారునకు వ్రాసి తెలిసికొనవచ్చును. జి. జి. దాస్,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
జయపూరు డివిజన్, జయపూరు

సెంట్రల్ ఎక్సైజ్, నాగపట్నం వేలము అమ్మకము

నాగపట్నం, కస్టమ్సుహౌస్ వద్ద 12-12-61 తేదీ ఉ॥11 గంటలనుండి బహిరంగ వేలములో, ఫౌన్ టెన్ కలములు, పెన్సిల్సు, గడియారములు, అర్రు శిల్కు, సైనాన్, నూలుపస్త్రములు, కుట్టియుంచిన వస్త్రములు, సైనాన్ పాకున్, టైస్, మెటల్ ప్రెస్ బటనులు, సైనాన్ బటనులు, పార్సిలిన్ అండ్ ఎనామిల్ సామగ్రి, రేడియోలు, ట్రాన్సిస్టర్ రేడియోలు, రేడియోగ్రాములు, కుట్టు యంత్రములు, ప్లాస్టిక్ సామగ్రి, బ్యాటరీలతో పనిచేసే బొమ్మలు, వగైరాలు విక్రయింపబడును. వేలము వరతులు, నిబంధనలు వరకుల పూర్తి వివరములు గల కాపీలపెట్టు నాగపట్నం, సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంటుగారి వద్ద పొందవచ్చును. DA 457(20)/61

చిట్ టెండరు నోటీసు

ఈ క్రింది పని నిర్మాణమునకు రిజిస్టర్డు పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధిగాంచిన సంస్థల (Reputed firms) నుండి సీల్డు టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరు (టి. ఐ. పి.) గారిచే పిలువబడుచున్నవి.

క్ర. సం.	పని పేరు	గుత్తా మొత్తం	గుత్తా ధరావతు వివరం	పూర్తి చేయు కాలం	టెండరు కాపీ విలువ	టెండరు అమ్ముతేదీ	టెండర్లు చేరు ఆఖరు తేదీ	వివరములు
1.	గాంధిత డాం (Gravity Dam)Ch:52-90నుండి Ch: 54-40 వరకు + 1610.00వరకు మరియు ఇంటేకు వెల్ (Intake well)from Ch:54-10 నుండి Ch: 54.40వరకు + 1625.00 వరకు (Aprons కాక) ...	రు. 2,35,000	K2 రు. 5,875	6 రూపాయలు	28 56	5-12-61 నుండి 20-12-61 వరకు	30-12-61 upto 3-00PM వరకు	పని ప్రకారం చేయబడును M.D. S.S.
2.	బాడు క్రెస్టెడువియరు (Broad crestedweir) Ch: 54-40 నుండి Ch: 55-25 వరకూ మరియు Ch: 64-00 నుండి Ch: 65-16 వరకూ (Aprons కాక) ...	2,35,000	K2	B 5,875	6 రూపాయలు	28-56	5-12-61 నుండి 20-12-61 వరకు	30-12-61 upto 3-00PM వరకు	పని ప్రకారం చేయబడును M.D. S.S.

టెండరు డాకుమెంట్లు ఈ క్రింద సంతకం చేసినవారి ఆఫీసులో పై రొకమును చెల్లించినచో ఆఫీసు వ్యవధిలో లభించగలవు. టెండర్లు చేరు ఆఖరు తేదీన 3-30 గంటలకు తెరువబడును. ప్రతి టెండరు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటుతో పంపవలెను. లేనిచో అంగీకరింపబడవు.

టి. ఐ. పి. సర్కిల్, నారాయణగూడ, హైదరాబాద్. (ఆంధ్రప్రదేశ్)

(సం) ఆర్. జి. బోర్‌గాంకరు,
సూపరింటెండింగు ఇంజనీరు.

జిల్లా పరిషత్, అనంతపూరు

చిట్ టెండరు నోటీసు

అనంతపూరునందలి జిల్లాపరిషత్తునకు చెందిన యీ క్రింద వివరించిన పనులకు ఫర్మ్సులు & రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లను 16-12-61 తేదీన మ॥ 3 గంటలవరకు యీ క్రింది సంతకముదారుగానే కోరబడుచున్నవి. దాఖలైన టెండర్లు అదే దినము సా॥ 4 గంటలకు హాజరులోనున్న టెండరర్ల సమక్షమున తెరువబడును.

వివరములు :—

పని పేరు	కంట్రాక్టు మొత్తం	ఎస్టిమేటు	టెండరు షెడ్యూలు ధర	ఎర్నెస్టు సొమ్ము	సెక్యూరిటీ డిపాజిటు	కంట్రాక్టు ఫారం	పూర్తి చేయవలసిన కాలం
1	2	3	4	5	6	7	8
1. కొత్తచెరువునందు రెండు లేబరేటరీ మరియు స్టోరు గదులు కట్టుట ...	19969	21,500	5-10	530	470	L.S.	6 నెలలు
2. కొత్తచెరువునందు జిల్లా పరిషత్ హైస్కూలు కట్టుట	96901	1,00,000	25-50	2500	2070	,,	12 నెలలు
3. కనికల్ నందు జిల్లా పరిషత్ హైస్కూలు కట్టుట	104992	1,11,000	30-60	2775	2475	,,	12 నెలలు

షరా: టెండరు షెడ్యూళ్ళు, స్పెసిఫికేషనులు కావలసినవారు 10-12-61 తేదీనుండి 15-12-61 తేదీ వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లా పరిషత్, అనంతపూరు వారి ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు షెడ్యూలు ఖరీదును జిల్లా పరిషత్, అనంతపూరు, ఫండునకు చెల్లించవలెను. సదరు చలానాతో అనంతపూరు జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరునకు ఫారములకై దరఖాస్తు చేయవలెను. టెండరు షెడ్యూళ్ళ ఖరీదు తిరుగు జమరాదు.

ఎర్నెస్టు సొమ్ము అనంతపూరు జిల్లా పరిషత్ ఫండ్సుకు డిపాజిట్టు చేయవలెను. సదరు చలాను టెండరుగానకు జతపర్చి పంపవలెను. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లా పరిషత్, అనంతపూరువారి ఆఫీసులో 10-12-61 తేదీనుండి 15-12-61 తేదీ వరకు అన్ని పని దినములలో ప్రతిదినం ఉ॥ 10-30 గంటల నుండి సా॥ 5 గంటల వరకు ప్లాను చూచుకొనవచ్చును.

అకౌంటు హెడ్: (1) జిల్లా పరిషత్ ఫండ్సు అనంతపూరు జిల్లా. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గాని లేక సబ్ ట్రెజరీలో గాని చెల్లించవలెను.

(2) క్రింది సంతకముదారుగాని, తరువు అధికారములోగల మరేఅధికారి గాని, దాఖలైన టెండర్లలో ఏ టెండరుపైన లేక అన్ని టెండర్లపైన నిరాకరించు అధికారం రిజర్వు చేసికొనియున్నారు.

(సం) కే. నరసింహారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.

క్రీడారంగం

జాతీయపోటీలకు హైద్రాబాద్ టేబుల్ టెన్నిస్‌జట్లు ఎన్నిక

కుర్షీద్, సరోజిని, ఫారియాలు కెప్టెనులు

హైదరాబాదు, డిసెంబరు 7:

బొంబాయిలో డిసెంబర్ 23 వ తేదీనుంచి 31 వ తేదీవరకు జరుగబోవు 24 వ జాతీయ, అంతర్రాష్ట్ర టేబుల్ టెన్నిస్ పోటీలలో హైదరాబాద్ తరఫున పాల్గొనేందుకు జట్లు ఎన్నికైనవి.

సీనియర్ల టీముకు కుర్షీద్ అలీ నాయకుడుగా ఎన్నికైనారు.

జట్ల వివరమిదే:

సీనియర్లు: కుర్షీద్ అలీ (కెప్టెన్), ఆర్. రామకృష్ణ, ఎమ్. ఆజం, సురేంద్ర షా, ఏ. వి. మానుమంత్.

జూనియర్లు: సిరిల్ ఫారియా (కెప్టెన్), లక్ష్మీకాంత్, మీర్ కాశీం అలీ.

స్త్రీలు: ఇ. సరోజిని (కెప్టెన్), భైరన్నీసా, స్వరూప్ రెడ్డి.

హైదరాబాద్ చెస్ ఆటగాని విరమణ

హైదరాబాద్ డిశంబరు 7: జాతీయ చతురంగ ఛాంపియన్‌షిప్ పోటీలు నేడు నిర్వహించబడలేదు. సెలవురోజు.

ఈ పోటీలకు ఎంట్రీలు పంపిన 66 మంది ఆటగాళ్ళలో ఒకడైన మేజర్ మోహన్‌సింగ్ (రాజస్థాన్) పోటీలు ప్రారంభమైనమీదట వచ్చి తనను ఆడనివ్వకపొతే కోర్టుకు కెళ్లుతానన్నారు. ఇంతవరకు జరిగిన వాలుగురౌండ్లలోను ఓడిపోయిన హైదరాబాదు ఆటగాడు శ్రీ సూర్యనారాయణస్థానే శ్రీ మోహన్ సింగ్‌ను చేర్చుకోడానికి నిర్వాహకులు నిర్ణయించారు.

గుంటూరుకు బాస్కెట్ బాల్ బిరుదు

రామ్రపోటీల ఫలితాలు

గుంటూరు, డిసెంబరు 7: ఎలూరులో జరిగిన ఎనిమిదవ పూర్వ ఆంధ్రరాష్ట్ర బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో సీనియర్ల ఛాంపియన్‌షిప్‌ను గుంటూరు ఏమెచూర్ ఎథ్లెటిక్ అసోషియేషన్ జట్టు, స్కూలుపిల్లల ఛాంపియన్‌షిప్‌ను అమలాపురం పరిషత్ హైస్కూలుజట్టు గెలుచుకొన్నది. ఎస్. కె. ఆర్. క్లబ్ (అమలాపురం), సి. ఏ. ఎం. హైస్కూలు నెల్లూరు జట్లు ద్వితీయ స్థానాలు వహించినవి.

శేషారావు బాడ్మింటన్ పోటీలు

రాజమండ్రిలో నిర్వహణ

రాజమండ్రి, డిసెంబరు 7: ఆంధ్రదేశంలోనికల్లా ముఖ్యమైన బాడ్మింటన్ పోటీలలో ఒకటైన శేషారావు స్మారక అఖిలభారతి బాడ్మింటన్ పోటీలు ఐదవ తేదీన ఇక్కడ ప్రారంభమైనవి.

ఐదుగోజుల పాటు జరగనున్న ఈ పోటీలలో ఆంధ్రదేశంలోనే కాక మరి ఇతర రాష్ట్రాలనుండి ఎన్నో టీములు పాల్గొనుచున్నవి. ఈ పోటీలలో పాఠశాలలలోని ఉపాధ్యాయులు కూడ పాల్గొనవచ్చును. ఒక్కొక్క స్కూలునుండి ఎన్ని టీములైనా రావచ్చును. టీములోనివారిద్దరును ఒకే స్కూలుకు చెందియుండవలెను, అటు ప్రధానోపాధ్యాయుల నుండి సర్టిఫికేట్లు తేవలెను.

విన్నర్సుకు రెండు టెండికప్పులు—రన్నర్సుకు రెండు టెండికప్పులు బహూకరింపబడును. బగుపగా మూడు సంవత్సరములు గెలిచినవారికి టెండికీల్ బహూకరింపబడును.

దరఖాస్తులు 25-12-61 తేదీలోగా చేరాలి. ఇతర వివరములకు కార్యదర్శి—యస్. వి. ఎస్. ఎ. హైస్కూల్ స్పోర్ట్స్ క్లబ్, చాట్రగడ్డ పోస్టు, రేపల్లె తాలూకా, గుంటూరుజిల్లా" అను చిరునామాకు వ్రాయవచ్చు.

ఆంధ్రప్రదేశ్ టీచర్ల బాడ్మింటన్ పోటీలు

చాట్రగడ్డ, డిసెంబర్ 7: యస్. వి. యస్. ఎ. హైస్కూల్ స్పోర్ట్స్ క్లబ్ (చాట్రగడ్డ, రేపల్లె తాలూకా) యాజమాన్యమున ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయుల డబుల్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు 10-1-62 నుండి జరుగును. ఈ పోటీలలో పాఠశాలలలోని ఉపాధ్యాయేతరులు కూడ పాల్గొనవచ్చును. ఒక్కొక్క స్కూలునుండి ఎన్ని టీములైనా రావచ్చును. టీములోనివారిద్దరును ఒకే స్కూలుకు చెందియుండవలెను, అటు ప్రధానోపాధ్యాయుల నుండి సర్టిఫికేట్లు తేవలెను.

విన్నర్సుకు రెండు టెండికప్పులు—రన్నర్సుకు రెండు టెండికప్పులు బహూకరింపబడును. బగుపగా మూడు సంవత్సరములు గెలిచినవారికి టెండికీల్ బహూకరింపబడును.

దరఖాస్తులు 25-12-61 తేదీలోగా చేరాలి. ఇతర వివరములకు కార్యదర్శి—యస్. వి. ఎస్. ఎ. హైస్కూల్ స్పోర్ట్స్ క్లబ్, చాట్రగడ్డ పోస్టు, రేపల్లె తాలూకా, గుంటూరుజిల్లా" అను చిరునామాకు వ్రాయవచ్చు.

జిల్లా ఆటలపోటీలు రాజమండ్రిలో

రాజమండ్రి, డిశంబరు 6: తూర్పు గోదావరిజిల్లా ఆటలపోటీలలో రాజమండ్రి రవిన్యూ డివిజన్ పోటీలు నాలుగు సాయంత్రం ప్రభుత్వికళాశాలలో తూర్పుగోదావరిజిల్లాజడ్జీ శ్రీ నందగిరి వెంకటరావు పంతులు చే ప్రారంభింపబడెను. రాజమండ్రి అసిస్టెంటు కలెక్టరు శ్రీ కె. ఎం. అనుమ్మదు స్వాగతం చెప్పారు. (స్వ. వి)

కొవ్వూరులో ఫుట్‌బాల్ పోటీలు

కొవ్వూరు, డిసెంబర్ 6: కపిరెడ్డి వెంకటేశ్వరరావు అండ్ సూర్యప్రకాశ్ సూర్యనారాయణ మెమోరియల్ ఫుట్ బాల్ టోర్నమెంటు, కొవ్వూరు ఫుట్ బాల్ క్లబ్ ఆధ్వర్యమున (పశ్చిమగోదావరిజిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్‌కు అనుబంధించబడినది) జిల్లా అసోషియేషన్ అనుమతితో కొవ్వూరులో జనవరి 9 నుండి 16 వ తేదీవరకు జరుపబడునని యీయు, ఆటలపోటీలలో పాల్గొనగోరువారు డిసెంబరు 28 వ తేదీలోగా దరఖాస్తులు కార్యదర్శికి పంపించవలెనని క్లబ్ అధ్యక్షులు శ్రీ చామర్తి లక్ష్మీ వెంకటరమణరావు(అధ్యక్షులు, కొవ్వూరుపంచాయతీబోర్డు) తెలియజేయుచున్నారు. (స్వ. వి)

విజయనగరంలో క్రికెట్ పోటీ

విజయనగరం, డిసెంబర్ 6: మూడవ తేదీని ఇచట మహారాజా కాలేజి విద్యార్థులకు, స్థానికులకు కాలేజిస్టేడియంలో జరిగిన క్రికెట్ పోటీలో స్థానికులు నాలుగు పరుగులు తేడాతో (99-95) కాలేజి విద్యార్థులను ఓడించిరి. ఈ ఆటలో ప్రత్యేకముగా పేర్కొనదగినది. టి. ఎస్. ఎస్. రాజు బౌలింగు. ఇతని బౌలింగు ధాటికి కాలేజి విద్యార్థులు తిట్టుకొనలేకపోయినారు. 33 పరుగులకు 6 వికెట్లు నష్టపరచినారు కాలేజి టీములో డి. వి. ఎస్. రాజు బాగా ఆడి 37 పరుగులు చేసినారు.

విజయనగరం ఫుట్ బాల్ పోటి "డ్రా"

విజయనగరం కాలేజి స్టేడియంలో బ్రాన్ స్పోర్టింగుక్లబ్ (విజయనగరం)కు మహారాజా కాలేజి విద్యార్థి జట్టుకు (విజయనగరం) జరిగిన ఫుట్ బాల్ స్నేహపూర్వక 1-1 స్కోరుతో డ్రాగా అంతిమయినది. మొదటి అర్ధభాగములో కాలేజి ఎలెవన్ 1-0 స్కోరుతో ఆధిక్యత వహించినది. రెండవభాగములో బ్రాన్ స్పోర్టింగుక్లబ్ గోలు కొట్టి డ్రాగా అంతిమము చేసిరి. కాలేజి ఎలెవన్ తరఫున లెఫ్ అవుట్ "అలూ", బ్రాన్ స్పోర్టింగు తరఫున సెంటర్ ఫార్వర్డు "తాలే" సూర్యనారాయణ" గోలులు చేశారు.

ప్రకటన

ఇందుమూలముగ ప్రజలకందరికిని తెలియజేయునది ఏమనగా విజయవాడకు చెందిన శ్రీ మహమ్మద్ అలి అనువారు 1-12-61 నుండి మాయొక్క కంపెనీతో యెట్టివిధమైన సంబంధము కలిగి యుండుటలేదు కావున ఆతనితో మా తరఫున ఎవరైనవివిధమైన లావాదేవీలుంచుకొనినను మాకు ఎట్టి సంబంధములేదు.

నార్టన్ & కంపెనీ, మద్రాసు-7.

పంచాయితీసమితి కార్యాలయం, కామవరపుకోట

కామవరపుకోట సమితివిరియాలోని కామవరపు కోట మరియు రాతికం పాడు గ్రామములలో నెలకొల్పబోవు నర్సరీ పాఠశాల మరియు బాల్వాడీ కేంద్రములలో వుపాధ్యాయినులను నియమించుటకు యీ దిగువ అర్హతలు కలిగిన పశ్చిమగోదావరిజిల్లాలోని పేర్వారు స్త్రీ అభ్యర్థినుల నుండి మాత్రమే 15-12-61 తేదీవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు:—(1) సెకండరీ గ్రేడు టయినింగు ప్యాసయి మరియు నర్సరీ టయినింగుకూడ ప్యాసయివుండవలెను.

నర్సరీ వృత్తిలో పూర్వపు అనుభవము కలిగియున్నవారికి ప్రాముఖ్యత యివ్వబడును. గంగుపోగులకు దరఖాసు చేయు అభ్యర్థినులు పేర్వారు దరఖాస్తులు వ్రాసి పంపవలెను. దరఖాస్తులు స్వదస్తూరితో అటెస్టు చేయబడిన సర్టిఫికేట్లతో ప్రచురింపబడిన పేపరులోని కట్టింగుసహా నిర్ణీత సమయము లోపల బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసు, కామవరపుకోట వారికి చేరునట్లు పంపవలెను. జి.ఎం. షరీఫ్,
బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసరు,
కామవరపుకోట.

లోక్‌సభ, శాసనసభలకు మద్రాసు కాంగ్రెసు అభ్యర్థులు

ప్రదేశ్ కాంగ్రెస్ సిఫార్సులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 7: కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం నేడు మద్రాస్ శాసనసభకూ, ఆ రాష్ట్రంనుంచి లోక్‌సభకూ ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం సిఫార్సుచేసిన మొదటి విడత జాబితాను దాదాపు పూర్తిగా ఆమోదించింది.

ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ కోరికపై ఒక లోక్‌సభ స్థానానికీ, మూడు శాసనసభాస్థానాలకూ మాత్రం అభ్యర్థుల నిర్ణయం నిలిపివుంచారు.

లోక్‌సభాస్థానం పెరంబూరు ది. దీనికి శ్రీ లాజర్ ఉదయార్‌ను సూచించారుగాని, ఇప్పుడు ఆయనను శాసనసభకు పంపి, ప్రస్తుతం లోక్‌సభలో సభ్యుడుగావున్న శ్రీ ఎం. పళనియాండీకి ఆ స్థానాన్ని ఇవ్వాలన్న ఆలోచన వచ్చినట్లు తెలిసింది.

పోతే అభ్యర్థులు నిర్ణయం కాగా శాసనసభాస్థానాలు లాల్గుడి, సీలకోట్టై, పడమదురై.

కేంద్రసంఘం నేడు పరిశీలించిన జాబితాలో 156 శాసనసభాస్థానాలకూ 28 లోక్‌సభాస్థానాలకూ అభ్యర్థుల పేర్లు వున్నాయి. ప్రదేశ్ ఎన్నికల సంఘం ఇంకా శాసనసభలో 50, లోక్‌సభలో 18 స్థానాలకు అభ్యర్థులను సూచించవలసివుంది.

మద్రాస్ జాబితాల పరిశీలన ఎటువంటి తగాదాలూ, వివాదాలూ లేకుండా అత్యంత సులభంగా జరిగిపోయిందని, కాంగ్రెస్ ప్రతినిధి ఒకరు అన్నారు.

లోక్‌సభాస్థానాలకు నిర్ణయించబడిన అభ్యర్థులలో ముఖ్యులు: ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. వి. అళగేశన్, రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం కేంద్ర రవాణామంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్, రైల్వే ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి మొదలైనవారు. ముగ్గురు స్త్రీలు కూడా వున్నారు.

కేరళ స్థానాలు

కేరళలో లోక్‌సభ స్థానాలు రెండింటికి కాంగ్రెస్ అభ్యర్థుల నియామకం ఇదివరకు జరగలేదు. నేడు ఆ అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. క్విలాన్-కె. ఎ. పరోజిని తిరూర్ — టి.పి.సీతారామన్. మిగతా 6 స్థానాలకు ఇదివరకే అభ్యర్థులు నిర్ణయమయినారు.

లోక్‌సభకు మైసూర్ కాంగ్రెస్ అభ్యర్థులు

కర్నాటక్ ఉపసంహారం: కృష్ణమూర్తి రావుకి కొత్త స్థానం

న్యూఢిల్లీ, డిసెంబరు 7: కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్నాటక్ ఉత్తర ధార్వాడ నియోజక స్థానంనుంచి లోక్‌సభకు సభ్యత్వం కోసం పెట్టుకొన్న దరఖాస్తును ఉపసంహరించుకొన్నారు.

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం నిన్న ఈ స్థానానికి శ్రీమతి పరోజనీ మహిషిని అభ్యర్థిగా నిర్ణయించింది. శ్రీ కర్నాటక్ క్రిందటి ఎన్నికలలో ఈ స్థానంనుంచే లోక్‌సభకు ఎన్నికయ్యారు.

శ్రీ ఎస్. నిజలింగప్ప, శ్రీ కుల్లి కేరీ కూడా లోక్‌సభకు పోటీచేయటానికి పెట్టుకొన్న దరఖాస్తులను ఉపసంహరించుకొన్నారు.

ఎన్నికల సంఘం నిన్న మైసూరు, పంజాబులనుంచి లోక్‌సభకూ, ఆయా రాష్ట్ర శాసనసభలకూ అభ్యర్థులను చాలా భాగం ఖరారు చేసింది.

మైసూరులో రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ కృష్ణమూర్తి రావుకి ఈ సారి మైసూరా లోక్‌సభ నియోజక స్థానం లభించింది. శ్రీ జోషిం అల్వాకు ఈసారి కూడా ఉత్తర కార్వాడ స్థానమే కేటాయించింది.

లోక్‌సభలో ఒక స్థానానికీ, శాసనసభలో 12 స్థానాలకూ మాత్రం ఇంకా అభ్యర్థులు నిర్ణయం కావలసి వుంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మరొకసారి పరిశీలించిన మీదట ఇవ్వాళే మిగతా నిర్ణయాలు జరుగుతాయి. ఆ పైన పూర్తి జాబితాలను విడుదల చేస్తారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 6: ము॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. ము॥ 1-30; సా॥ 6; రా॥ 9]

ఆదివారం, డిశంబరు 10:

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీతశిక్షణ విజయవాడనుండి రిలే) 7-30 'ఆమర వాణి' 7-45 భీమ్‌సేన్ జోషి: తుమ్రి 8-15 హిం. వా. 8-30 ఇండియన్ మార్కెట్యూన్స్ 8-35 సుబ్రదసంగీత్ 8.45 పిల్లలకు పాటలు 9-00 'బచ్చోంకేలియే' 9-30 తాన్‌సేన్ జయంతి: సంగీత కచేరీ.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం 1-45 విరామ సంగీతం 2-00 సుగమ్ సంగీత్ 2-10 ఉ. వా. 2-20 బాలవినోదం పిల్లల కార్యక్రమం 3-00 తిరుణభారతి (విజయవాడనుండి రిలే) 4-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 (హిం. వా. 6-15 'నగరవాణి' దక్షిణాంధ్ర యువకవాణి 6-15 కన్నడ శ్రోతలకు 7-30 నాటిక (ఉర్దూ) 8-00 చిలసీను 8-45 భీమ్‌సేన్ జోషి: ఖయాల్ 9-15 ఉ. వా. 9-30 మానవస్వత్వదినము-ప్రసంగము 9-45 తాన్‌సేన్ ఉత్సవము: సంగీత కచేరీ 10-30 ప్రసారసమాప్తి.

హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎవలె 8-00 ఎవలె 8-30 నోరి నాగభూషణం: వయొలిన్ 5.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 హైదరాబాద్ ఎవలె 2-10 శాస్త్రీయ సంగీతం 2-20 ఎవలె 4-00 వాతావరణ సూచన.

(60. 12 మీటర్లు)

సా॥ 6-00 హైదరాబాద్ ఎవలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం: 7-15 గ్రామస్థుల కార్యక్రమ 7-30 నోరి నాగభూషణం: వయొలిన్ 8-00 ఎవలె 9-15 రహీం గ్రాడు: సంస్కృతి వారసత్వం 9-30 ఎవలె 10-30 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 భక్తి రంజని శ్యామలావండుకం 6-55 ప్రసార తరంగిణి 7-15 సంగీతశిక్షణ 7-30 అమర వాణి సంస్కృతి కార్యక్రమం 7-45 త్యాగరాజకృతి సమూహ్నాయం 8-15 హిం. వా. 8-30 పాలబాల్లి-చిన్నపిల్లల కార్యక్రమం.

మ॥ 12-30 బల్లూరి విఠల్ రావు వేణువు 1 బజేసులాం ఆలీఖాన్-తుమ్రి 1-30 లలిత సంగీతం 2 వాతావరణ సూచన.

సా॥ 3 తిరుణభారతి యువజనుల కార్యక్రమం 4 వాతావరణ సూచన. స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా॥ 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 కల్పలతి-శ్రోతలు కోరినపాటలు 8 షేక్ మదీనా సాహెబ్ డి. పాండురంగరాజు; వయొలిన్ 9-15 లలిత సంగీతం కె. ఆర్. రాజేశ్వరి 9-30 మానవస్వత్వదినము-ప్రసంగం 10 బల్లూరి విఠల్ రావు వేణువు 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళ గానం, 6-50 తుది ప్పాడల్ గళ్, 7-00 వాద్యగోష్ఠి, 7-10 నేటి నేటికార్యక్రమ వివరణ(తమిళం) 7-15 తి. వా. 7-30 ముఖవీణ: 8-00 మధురగీతం, 8-15 మదురై టి. వెంకటేశన్ వి. ఎల్. చెదగిరి: వయొలిన్.

మ॥ 12-30 కీర్తనమాల, 1-00 హిందూస్థానీ సంగీతం: 1-30 గాన మంజరి, 1-40 హిం. వా. 1-50 గీత మంజరి, 2-00 త. వా. 2-10 వీణ,గోటు వాద్యం: నిలయవిద్వాంసులు, 2-30 పి. ఎస్. నాగమణిబాయ్, 3-00 విప్రనారాయణ నాటిక, 4-00 వాతావరణసూచన.

సా॥ 5-30 పి. గిరిజ, 6-05 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-10 తి. వా. 7-30 కొసల్యారామకృష్ణమా రెడ్డి: వీణ, 8-00 హాస్. శంకరభోగవతిర్, 8-30 (ఢిల్లీ నుండి రిలే) 8-45 వాద్యసంగీతం, 9-00 చిత్తూర్ కె. ఎల్. నరసింహనాయుడు, 9.30 భక్తిపాటలు, 10-00 సంగీతామృతం, 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

(211.3 41.32 మీటర్లు)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ ఎవలె 7-15 సంగీతమంజరి 7-20 ఎ ఎవలె 8-15 ఎ ఎవలె.

మ॥ 10-45 ఆట విడుపు: పిల్లల కార్యక్రమం 11-30 కళాంగం-మలయాళీ మున కార్యక్రమం 12-00 హిందీ కన్నడ కార్యక్రమం 12-39 సూర్యకాంతి (తిరుచ్చినుండి రిలే) 1-00 వాద్యగోష్ఠి 1-40 తిరుప్పాల్ 2-00 మధుర గీతం 2-10 'పాపామలర్' పిల్లలకు [తమిళం) 3-00 తిరుచ్చిరిలే.

సా॥ 6-30 పాశ్చాత్య సంగీతము 5-55

ప్రపంచ ప్రఖ్యాత కాఫ్ సిరప్

కోరింత దగ్గులకు ఇతర అన్ని దగ్గులకు

ఫెర్టూసిస్

పిల్లలకు పెద్దలకు వాడదగినది
ఇండియాలో తయారుచేయువారు :
ఫ్రాంక్ రాస్ అండ్ కం॥ లి॥
కలకత్తా.
ఇటాఫాలిమిటెడ్
ప్యాన్(కైరెంటస్టీన్)(సౌత్‌కన్నడ్)(ప్రాంతం)
వారితో యేర్పాటు ప్రకారం

మద్రాస్ డివిజనల్ పెట్రోలియం వర్తకుల

మూడవ సమావేశము

1961 డిసెంబరు 10 వ తేది

ఆదివారం ఉదయం 10-30 గంటలకు

గౌ॥ శ్రీ ఎం. భక్తవత్సలం, మద్రాస్ ప్రభుత్వ హోంశాఖమంత్రిచే

హోటల్ దాసప్రకాశ్, పూనమల్లి హై రోడ్,

మద్రాసు-7, నందు ప్రారంభింపబడును.

HEXAMAR

ప్రత్తిపంటలకు - డస్ట్ - స్ప్రే - ఎమల్షన్

అద్భుతముగా అన్నివిధములైన

ప్రత్తి పంటల చీడలను అదుపుచేయును

వివరములకు :

భారత్ పల్వరైజింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్

"హెక్సామార్ హౌస్" : : మద్రాసు - 19

BPM-21

మీ మోటారుకారులోని

డీసెల్ యింజనులో

డీసెల్ నూనె

వ్యర్థమవుతోందేమో చూడండి!

కేరళలోని బాబాగారవు గుర్తులు నిరం తర్లక వంపబడే మానెను సూచిస్తాయి. నిరంతర్లు కనక నవుంగావుంటే కావలసి నంత మాని వంపబడిందనీ, ఇంజను సక్రమంగావనిచేస్తుందనీ గుర్తన్నమాట.



ఇంజను శక్తివంతంగా పనిచేయటానికి ఎంతకావాలో అంత నూనెనే వాడాలి. లేకుంటే నూనె వ్యర్థమైపోతుంది. కనుక ఫ్యూయల్ ఇంజక్షన్ పంపును తరుచుగా తనిఖీ చేయిస్తూ ఎంతకావాలో అంతే నూనెను వాడుతూ నూనెను పొదుపుచేసుకోండి.

టివియస్ వారు ఫ్యూయల్ ఇంజక్షన్ పంపును పరిచూడడానికి సమర్థులైనవారినే నియోగిస్తారు. వారి పరికరాలు పరికొత్తవి. తుమ్ముచారని యేర్‌కండిషన్ గదులలో వారి పనిపాట్లు చేస్తారు.

TVS

టి. వి. సుందరం అయ్యంగార్ & సన్స్

ప్రైవేట్ లిమిటెడ్

మధుర - తిరుచ్చి - తిరునల్వేలి - పుదుక్కోట

సేలం - కోయంబత్తూరు

సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్

మద్రాసు - బెంగుళూరు - సికింద్రాబాదు (దక్కన్)

RVT TVS/SE/1489

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

నేటి విరాళాలు

మద్రాసు, డిసెంబరు 8: శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి పునరుద్ధరణనిధికి నేడు ఆంధ్ర పత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు:

పి. వి. ఆర్. శర్మ, 'ఆంధ్ర పత్రిక' బ్రాంచి ఆఫీసు హైదరాబాదు ద్వారా వసూలైన విరాళాలు:—
భాస్కరాయణ సీతారామయ్య, రాధాభాయమ్మ, యాదగిరి నివర్తనం వారసత్వి (ట్రస్టీలు, యాదగిరి గుట్ట 216-00
బోడగం అమ్మనరాజా 10-00
ఎం. ఎల్. వి. బోడనపాటి రామలక్ష్మమ్మ రాకట్ల, బసు పురవరపొండ 10-00
మంగేష జానకి రమణ, కోరాఫ్ ఎం. వి. ఎస్. సుబ్బరాజు
ఎం. ఎల్. వి. కొత్తపేట 10-00
నీలంరాజు రాజేశ్వరమ్మ కోరాఫ్ ఎస్. ఆర్. జోగేశ్వరరావు గుండూరు 10-00
గ్రంథి నారాయణమూర్తి పడమపల్లి 5-00
ఆర్. వి. నరసింహారావు వి. కె. తాళువాయి పోస్టు మరియు జగ్గయ్యపేట 5-00
వి. సత్యనారాయణ బి. ఇ., జూనియర్ ఇంజినీరు జయపురి పోస్ట్ 5-00
కె. పాంబయరావు బి. టి. ఎస్. ఎల్. సి., కాడికొండ గుంటూరుజిల్లా 5-00
వి. సత్యనారాయణమూర్తి కర్నూలు కస్టమ్‌హౌస్, కాకినాడ 5-00
ఎం. వి. ఎం. రావు బి. ఇ, ఎలెక్ట్రికల్ డిపార్టుమెంటు ఆయిల్ ఇండియా లిమిటెడ్ మూగ్రీజ్ 5-00
పండుల సత్యం, ఎస్. చిన్నమ్మ, ఖండి, భీమవరం పోస్టు నం 1. గాజుల వెంకటరమణప్ప ఆటెండర్ కర్నూలు 2-00
డి. ఆనందరావు, రాజమండ్రి 1-16
చేబోలు సుబ్బారావు, డ్రైవర్, మైలాపూర్ మద్రాసు 1-16

నేడు మనియార్డర్లద్వారా అందిన మొత్తం 87-20
[విరాళాలు రేపు ప్రకటించబడును.]

నేటి మొత్తం	379-62
పాత మొత్తం	87,659-38
వెరశి	88,038-90

నిన్నటి విరాళాల వివరాలు

నిన్న 7 వ తేదీ మనియార్డర్ల ద్వారా అందిన రూ. 39-00 లకు వివరాలు:

పి. నరసప్ప నందికొట్కూరు వాస్తు కర్నూలుజిల్లా 10-00
ఎం. సత్యనారాయణ కర్కు, విశాఖపట్నం 5-00
ఎస్. ఎస్. ఎస్. సత్యనారాయణ కర్కు, ఎస్. ఈ. రైల్వే ఖరగ్‌పూర్. విమల భార్యతిత్వేదు అవకాపల్లి 3-00
పి. వి. ఎస్. సుబ్బారావు క్రొత్తపేట గుంటూరు 3-00
కె. వంకటేశ్వర్లు శ్రీ సూర్యా కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్ పోర్టుగేటు రాజమండ్రి 2-00
దండభొట్ల వెంకటశాస్త్రి, పడాలి, కృష్ణాజిల్లా 2-00
కె. సత్యనారాయణమూర్తి సికింద్రాబాదు 2-00
ఎం. రాధాకృష్ణమూర్తి ఎలక్ట్రిసిటీ రెవిన్యూ ఆఫీసు, గుడివాడ 2-00
కూనపోట్ల సూరమ్మ కె. సీతా మహాలక్ష్మి ఆర్యపురం రాజమండ్రి 2-00
సుద్దాలవరలక్ష్మమ్మ, ధిట్టకొత్తగూడెం 2-00
కొండముది నరసింహారావు హనుమంతరావు కుమారుడు విద్యుత్లోలు 2-00
వి. సిద్దప్ప బి. క్యాంపుకర్నూలు 2-00
దేశం జి. సచ్చిదానంద రామమోహన్, నరసాపురం 1-00
ఎస్. వి. ఆర్. వి. కృష్ణారావు తాడేపల్లిగూడెం 1-00

హైదరాబాద్, నవంబరు 27 : నైజాం స్వంత ఎస్టేటు మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడు శ్రీ నవాజ్ దిన్ యార్‌జంగ్ వదనీ కాలమును 1962 జనవరి 1 నుండి మరొక సంవత్సరం పొడిగించారు. రిటైరు పోలీసు కమిషనర్ శ్రీ యస్. యస్. రెడ్డిని కమిటీ ఉపాధ్యక్షుడుగా నియమించారు.

రక్షణమంత్రిపై విమర్శకు రఘువీర్‌పై శిక్షణచర్య

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీనుంచి తొలగింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 7 : డాక్టర్ రఘువీర క్రమశిక్షణకు విరుద్ధంగా, మర్యాద పాటించకుండా ప్రవరిస్తూ వున్నందున ఆయనను పార్టీనుంచి బహిష్కరించటానికి పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గం నేడు నిర్ణయించింది.

కార్యవర్గ సమావేశానికి పార్టీ నాయకుడు శ్రీ నెహ్రూ అధ్యక్షత వహించారు. డాక్టర్ రఘువీర్ పై ఇంకా తగు చర్య తీసుకోవలసిందని అఖిల భారత కాంగ్రెస్ సంఘానికి సూచించేందుకు కూడా కార్యవర్గం నిర్ణయించింది.

రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్‌ను విమర్శిస్తూనూ, ఆపదవినుంచి ఆయనను తొలగించి మరెవరినైనా నియమించాలని కోరుతూనూ ఒక ప్రకటన చేసినందుకు పార్టీ డాక్టర్ రఘువీర్‌నుంచి సంజాయిషీ కోరిన సంగతి తెలిసిందే. డాక్టర్ రఘువీర్ అందుకు జవాబుగా పార్టీ నాయకునికి ఒక లేఖవ్రాస్తూ, తాను పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇస్తున్నట్లు తెలియజేశారు.

డాక్టర్ రఘువీర వ్రాసిన లేఖ అసత్య హామీలతో, అసంస్కారం లేని ఆరోపణలతో నిండి వున్నదనీ, అందుచేత ఆయన పార్లమెంటు కాంగ్రెస్ పక్షంలో సభ్యుడుగా వుండటానికి అర్హుడు కాడని కార్యవర్గం భావిస్తున్నదనీ నేడు చేసిన తీర్మానంలో పేర్కొన్నారు.

డాక్టర్ రఘువీర రాజ్యసభలో సభ్యుడు. ఈ సభ్యత్వం వచ్చే ఏప్రిల్ వరకూ వుంటుంది. అయితే ఈ చర్య మూలంగా, వెంటనే ఆ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వవలసిందిగా పార్టీ కార్యదర్శి ఆయనను కోరుతారని అనుకొంటున్నారు అఖిల భారత కాంగ్రెస్ సంఘం ఆయనపై ఇంకా చర్య తీసుకోవాలనటం అంటే, కాంగ్రెస్‌లో ప్రాథమిక సభ్యత్వం కూడా ఆయనకు లేకుండా చేయటమని భావించబడుతోంది.

ఖమ్మం జిల్లా స్వతంత్ర పార్టీ అభ్యర్థులు

ఖమ్మం, డిసెంబరు 4: ఖమ్మం జిల్లాలోగల అన్ని శాసనసభా నియోజకవర్గాలలోనూ, పోటీ చేయటానికి, స్వతంత్రపార్టీ సంకల్పించినట్లు తెలుస్తున్నది. జిల్లా స్వతంత్రపార్టీ కార్యవర్గం, మొన్న శ్రీ గోగినేని సత్యనారాయణ అధ్యక్షతన సమావేశమైన, అభ్యర్థుల నిర్ణయంగురించి సుదీర్ఘ చర్చలు జరిపింది. భద్రాచలం శాసనసభా నియోజకవర్గానికి, శ్రీ యం. ఆర్. కె. దాదా రిని, బూర్గంపాడు రిజర్వు నియోజకవర్గానికి శ్రీ పూకొ నాగయ్యనూ, పాలేరుకు డాక్టర్ శ్రీ జి. వెంకటరత్నంనూ అభ్యర్థులుగా నిశ్చయించినా కార్యవర్గం తీర్మానించింది. మిగతా చోట్లకు కొలదిరోజులలోపలనే నిర్ణయం జరపాలని నిశ్చయించారు.

ఖమ్మంలో గత మార్చిలో జరిగిన పరీక్షల సందర్భంగా, డిబార్ చేయబడిన విద్యార్థులకు, హామీగా ఒక విధించినప్పటికి జిల్లా స్వతంత్రపార్టీ కార్యవర్గం విచారిస్తూ, విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసావకాశం కలిగిందటానికి ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. (స్వ. వి.)

వేములవాడ పుర పాలక సంఘం రద్దు

శాసనసభలో మంత్రి ప్రకటన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, డిసెంబరు 4 : తెలంగాణాలోని వేములవాడ పురపాలక సంఘమును రద్దు చేయాలని ప్రభుత్వము నిశ్చయించినట్లు నేడు శాసనసభలో పురపాలనశాఖ మంత్రి శ్రీ యం. నరసింగరావు ప్రకటించారు. పురపాలక సంఘానికి సంజాయిషీ నోటీసు ఇవ్వబడిందనీ వారి సమాధానము రాగానే ఆవసరమైన చర్య తీసుకొంటారని తెలియజేశారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, శ్రీ పి. చొక్కారావు ఈ విషయాన్ని ప్రభుత్వము దృష్టికి తెచ్చినప్పుడు ఒక ప్రకటన చేస్తూ ఈ పురపాలక సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఒక సభ్యునిపై అనేక ఫిర్యాదులు వచ్చాయనీ వానిని ప్రభుత్వము దర్యాప్తు చేయించగా కొన్ని నిజమని తేలగా నేరస్థులపై క్రమినల్ చర్య జరిపించవలసిందిగా ఆదేశించినట్లు గూడా మంత్రి చెప్పారు.

ఖమ్మం జిల్లా పరిషత్తు కార్యాలయ భవనం

అదనంగా 30 వేలు మంజూరుకు అభ్యర్థన

(స్వకీయ విలేఖరి)

ఖమ్మం, డిసెంబరు 8: ఖమ్మంజిల్లా పరిషత్తు కార్యాలయ భవన నిర్మాణం నిమిత్తం అదనంగా మరొక ముప్పయ్ వేల రూపాయలను యిప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ పరిషత్తు విదవ స్థాయీ సంఘం చేసిన అభ్యర్థనను ఖమ్మంజిల్లా పరిషత్తు ధృవపరచింది.

ఈ భవన నిర్మాణానికి మొత్తం మూడులక్షల ముప్పయ్ వేల రూపాయల వ్యయాన్ని అందజేసి కొంతకాలంగా అనుమతించిన అనంతరం ప్రభుత్వం మూడులక్షల రూపాయలను మాత్రం మంజూరు చేసింది.

ప్రభుత్వం ప్రతిజిల్లా పరిషత్తుకూ మూడులక్షల రూపాయలవంతున పామాహికి పద్ధతిలో మంజూరు చేసింది. పొంతికంగా మంజూరు కాబడిన వ్యయంకన్నా ముప్పయ్ వేలు తక్కువగా వుండటంవల్ల ఈ అభ్యర్థన జరిగింది.

మొత్తం మూడులక్షల ముప్పయ్ వేల రూపాయల వ్యయం ప్రభుత్వ మోదం పొందగలదన్న అభిప్రాయంతో కార్యాలయ నిర్మాణ కార్యక్రమం ప్రారంభించడానికి ఉద్దేశించారు.

పరిషత్తు పనా వేళానికి శ్రీ జి. వెంకట్రావు అధ్యక్షతన వహించారు. ఈ సభా పరిషత్తు పనా వేళం 1962 జనవరి నెలాఖరుకటి జారానికి వాయిదా వేశారు.

వర్తకుల ఇబ్బందుల తొలగింపకు ప్రభుత్వ కృషి

10వతేదీన మంత్రివర్గచే పరిశీలన:

అదనపు పద్దులకు శాసనసభ మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 7:— అమ్మకాల పన్ను గూర్చి వర్తకులకు వుండే ఇబ్బందుల విషయంలో కొన్నింటిని తొలగించే విషయం పదవ తేదీన మంత్రివర్గము సమావేశమై పరిశీలిస్తుంది. కష్టాలు తొలగించడానికి ఆలోచిస్తున్నాము. ఈ విషయమై మంత్రివర్గ సమావేశము తరువాత నేనేదైనా ఖచ్చితముగా చెప్పదగినస్థితిలో వుంటాను. వర్తకుల ఆందోళన సక్రమముగాదని, అవకాశము దొరికితే గందరగోళము లేవదీసేవారు ఎప్పుడూ వుంటారనీ నేను విన్నవిస్తున్నాను, అని ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య శాసనసభలో ఇవ్వాళ 61-62 సంవత్సరానికి అదనపు పద్దులు మంజూరు పై జరిగిన చర్చలో తెలియజేశారు. సభ్యులు 4,04,12,400 రూపాయలు మంజూరు చేశారు.

అమ్మకాల పన్నుచట్టము సరిగా అలోచించకుండా గడగడ కొట్టేశారనే విషయమై ఆర్థికమంత్రి ఏమిచెప్పతారని సభాపతి అడుగగా ఆర్థికమంత్రి ఇలా చెప్పారు: 'అసలు ఈ బిల్లును 59 లోనే సభవారి ఎదుటకు తీసుకొని రాబడినది. కొని కొన్ని విమర్శలవల్ల ఆ బిల్లును అప్పుడు ఉపసంహరించుకున్నారు. ఇప్పుడీ బిల్లువిషయమై వచ్చిన గందరగోళము సక్రమమైనది కాదు. చాలా భాగము సభలో పరిశీలించబడింది. కష్టాలు తొలగించేవిషయమై విక్రయం పన్ను సలహాసంఘం ఈ మధ్య సమావేశమైంది. అందులో కొన్ని ఇబ్బందులు వీలైనంతవరకు పద్దుబాటు చేయాలనుకున్నాము. కినగపప్పు, మాంసము, బంగారుగుండులు వ్యాపారం విషయంలో కొంత మానుభూతితో పరిశీలించాలి."

"గ్రామోద్యోగుల ఆందోళన గురించి ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేశారు. ఇది చాలా క్లిష్టమైన సమస్యం. తిరతిరాలుగా వస్తున్న వంశపారంపర్య హక్కుగా అది తొలగిస్తే ఇవ్వవలసిన పరిహారం విషయం, జీతాలు ఇప్పటి పరిస్థితినను సరించి వున్నవారిని భారీవ్యవస్థలో ఎల్లా ఇమడ్చాలి ఇవన్నీ చాలా జాగ్రత్తగా పరిశీలించవలసి వుంది. గ్రామోద్యోగులు చిరకాలముగా ప్రభుత్వము అంటే భక్తి తత్పరులతో వుంటున్నారు. అందుచేత వారివిషయం చాలామానుభూతితో ఆలోచించవలసి వుంది

"విశ్వవిద్యాలయ విరాళాల సంఘం వారు సూచించిన జీతాల స్కేళ్లు ప్రభుత్వకళాశాలకే ప్రయివేటు కళాశాలలకు కూడా ఈ సంవత్సరం మార్చి 1 నుంచి కూడా అమలుచేయడానికి ప్రభుత్వము వుత్తర్వు చేసింది. ఇందులో ఏమైనా అలస్యము వున్నప్పటికీ ప్రభుత్వము ఒకసారి ప్రకటన చేశాక తప్పకుండా అమలుజరుగుతుంది.

'లా కమిషన్‌కు శ్రీ ప్రతిపాటి సత్యనారాయణరావు ప్రభృతులు పనిచేయ అంగీకరించడమే విశేషము. వారు చేసే పనిచూస్తే వారికి కేటాయించిన దినభత్యము చాలా స్వల్పమైనది. గజెటెడ్ ఉద్యోగులకు వేతనాల హెచ్చింపువల్ల అయ్యే 2½ కోట్ల రూపాయల ఖర్చులో 15 లేక 20 లక్షలు మాత్రమే ఖర్చు అవుతుంది. మిగతా రెండుకోట్ల పదిలక్షలు నాన్‌గజెటెడ్ సిబ్బందికే వెచ్చిస్తున్నాము. 1931 తరువాత గజెటెడ్ సిబ్బందికి జీతాల పునఃపరిశీలన జరగనేలేదు. 46—67 లో ప్రకాశంగారి ప్రభుత్వములో నాన్‌గజెటెడ్ సిబ్బందికి కొంత ఉపకారము జరిగింది. ఈ విషయాలన్నీ పరిశీలించడానికి జీతాల పునర్విచారణ సంఘం నియమించబడింది. వారి సిఫారసులను పరించి వాలుగున్నరకోట్లు అదనముగా ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది.

తెలంగాణాలోని మిగులు నిధులను తెలంగాణాలో నే ఖర్చు చేయాలనడము న్యాయముగానే వున్నది. తెలంగాణా ప్రాంతీయ సంఘంవారు అడిగిన ప్రకారమే చేస్తున్నాము. మార్చి లోపల 70-75 లక్షలు రోడ్లకు సక్రమంగానే ఖర్చు అవుతుందని అనుకుంటున్నాము.

ఢిల్లీలో అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనములో ఆంధ్ర విభాగానికి తొమ్మిది లక్షలు రూపాయలు ఏమీ హెచ్చుకాదు. ఆ విభాగము చాలా ప్రశంసనీయముగా వున్నది. అనేక మందిని ఆకర్షిస్తున్నది. ప్రదర్శనాలలో వాలాలో నడము చాలా అవసరమని తెలిసినందున మద్రాసులో జరిగే వ్యవసాయ ప్రదర్శనములో కూడా వాలాలు నడపాలనుకున్నాము. అంధేరీలో ఒక పర్వతి విహార కేంద్రము లోపలము గా వున్నందున సర్వం కొండను విహార కేంద్రముగా చేయడానికి ప్రభుత్వము చేసే వ్యయం వృధా అని మేము అనుకోవడము లేదు.

రాష్ట్రాలశాఖ, పి. డబ్ల్యు. డి. లోని ఇతర శాఖలలో తాత్కాలిక సిబ్బందికి వీలైనంతవరకు జీతాలు పెంచే విషయం చేయనే చేసింది. ఈ రాష్ట్రానికి మంగులు తయారుచేసేసంస్థ ఒకటి ఏర్పాటు చేయాలని నిర్ణయం చేసినా భారత ప్రభుత్వము తెలిపిన ఆటంకాల వల్ల అది నిలచిపోయింది. చిన్న నీటి వనరుల వృద్ధి చేయడానికి జిల్లా పరిషత్‌లకు, పంచాయతీ సమితులకు ప్రభుత్వము 62 లక్షలు ఇచ్చింది. బకాయిలు కింద జిల్లా పరిషత్‌లకు పది లక్షలు, అనంతపురం జిల్లాలో లక్షా పాతికవేలు, అదనపు పనులకు పదమూడు లక్షల 27 వేలు ఇచ్చాము."

సభను సభాపతి రేపు ఉదయం 9 గంటలకు వాయిదా వేశారు.

హైదరాబాద్ టెలిఫోన్ పద్ధతి

ముఖ్యమైన ప్రకటన

1961 డిసెంబరు 9 వ తేదీ మధ్యాహ్నము 3 గంటలనుండి "2" తో ప్రారంభమగు వాలుగు రాసుల నెంబర్లన్నియు "32" తో ప్రారంభమగు అయిదు రాసుల నెంబర్లుగా మారును. అనగా 2000 నెంబరు గల ఫోను నెంబరు 32000 నెంబరుగానూ, 2999 నెంబరుగల ఫోను నెంబరు 32999 నెంబరుగానూ మారును.

సెక్రటేరియట్ పిబిఎక్స్ జంక్షన్ నెంబర్లు 35261 (పది లైనులు) యిప్పుడు 30111 (ఇరువది లైనులు) గా మార్చబడును.

పిబిఎక్స్ తోడుగా గాలిగూడా ఎక్స్‌టెంజికి సంబంధం లేకుండా పని చేయుచున్న కొన్ని టెలిఫోనులు, తగు రీతిగా నెంబర్ల మార్పులతో సికింద్రాబాద్ ఎక్స్‌టెంజికి మార్చబడును. వివరములకు కొత్త టెలిఫోను డైరెక్టరీ చూడ గోరడమైనది. DA-1622(9)/61.

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: స్ట్రాండ్ స్ట్రీట్ బిల్డింగ్, 4 వ ఫ్లోర్, దినేష్ వాచా రోడ్, బొంబాయి—1.

మద్రాసు/నాగపట్నం/స్టీమర్స్

S. S. "మెజిఫారీ"

మద్రాసునుండి 24—12—1961 తేదీన బయలుదేరును.
నాగపట్నంనుండి 25—12—1961 తేదీన బయలుదేరును.
ఇతర వివరములకు వ్రాయండి.
ఏజెంట్లు:

కే. పి. వి. షేక్ మహమ్మద్ రౌధర్ & కంపెనీ,
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1. పండకశాలై, నాగపట్నం.
ఫోన్ : నెం. 22761 ఫోన్ : నెం. 72
తంతి : "SHIPINDIA" తంతి : "SHIPINDIA"

PANAMA RAZOR BLADE

లక్షలాది ప్రజలు

ఇప్పుడు మరల

పన్నా బ్లేడ్లు

వాడుచున్నారు

ఎందుకనగా యివి మంచివి

★

నుమారు నలభై యేండ్లుగా

మిక్కిలి ప్రజాదరణపొందిన రకము

1961

బోనసు వత్సరము

ఇప్పుడే లాభాలతోగల పట్టాను కొనండి

త్వరలో మూడవ మదింపు

జీవిత బీమా కార్పొరేషను మూడవ మదింపు 1961 డిశంబరు 31 వ తేదీకి జరుగును. పూర్తి బీమా మొత్తమునకు ఆ తేదీన అమలులో వున్న లాభాలతోగల పట్టాలన్నీ ఆమదింపు పద్ధతి తేలిన లాభములో భాగమునకు అర్హమగును.
1959 డిశంబరు 31 వ తేదీకి జరిగిన కార్పొరేషను రెండవ మదింపుపద్ధతి - కార్పొరేషను జారీచేసిన లాభాలతోగల పట్టాలపై యీ దిగువ తేల్చ ప్రకారము బోనసు యిచ్చుటకు పరిపోవునంత మిగులు తేలినది.

పూర్తి జీవిత బీమా :	రు. 16.00 సం॥ నకు	రు. 1000 ల బీమా.	మొత్తమునకు
ఎండోమెంటు బీమా :	రు. 12.80 సం॥ నకు	రు. 1000 ల బీమా	మొత్తమునకు

ముఖ్యగమనిక: తక్కువ మొత్తములకు మార్చి పూర్తిచేసిన పట్టాలుగాని లేదా 1961 డిశంబరు 31 వ తేదీన గాని అంతకు ముందుగాని మురిగిపోయిన పట్టాలు బోనసుకు అర్హము కావు.
మీ పట్టాను జాగ్రత్త పెట్టండి. సక్రమంగా ప్రీమియములు చెల్లిస్తూ అమలులో వుంచండి మూడవ మదింపువల్ల లేదే బోనసుకు మీ పట్టా అర్హమయ్యే టట్లు చూడండి.

జ్ఞాపకముంచుకోండి 1961 బోనసు వత్సరం

జీవిత బీమాకు ప్రతిగా మరొకటి లేదు

ASP/LIC/AS17 TEL

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ మార్గశిర శు॥ విదియ 1961 సం॥ డిసెంబరు 9 శనివారం
శు॥ విదియ రా. 1-34; మూల సా. 5-19; వర్జ్యం ప. 3-48 ల 5-20 కు; దుష్టిం రా. 2-20 ల 3-50 కు.
శు॥ తదియ డిసెంబరు 10 ఆదివారం
శు॥ తదియ రా. 11-21; పూర్వాషాఢ ప. 3-51; వర్జ్యం రా. 11-19 ల 12-49 కు.

ఆంధ్రపత్రిక

ఒకుటేయని యొకరించిన
పరవర యుత్రియము తన మనంబున కగు వా
క్రోరులకు పని సేయుటనికి
కథాయజము పరమధర్మపథముం కెల్లన్.
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ మార్గశిర శు॥ విదియ శనివారం

గోవా

గోవా విషయంలో ప్రభుత్వ విధానం ఏమిటో ఇప్పుడు స్పష్టంగా తెలుస్తున్నది. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, రక్షణ శాఖమంత్రి శ్రీ కృష్ణమీనన్‌లు ఆ విధానం స్వరూపం ఏమిటో లోక్‌సభలో వివరించారు. భారత సైన్యం గోవాకు విముక్తి కల్గించడం అనే ప్రసక్తి ఇక్కడలేదు. ఆ పనిని గోవన్‌లే చేసుకోవలసి వుంటుంది. కాని పోర్చుగల్ గనుక గోవన్ స్వాతంత్ర్య వీరులన్ను అక్రమహింసలపాలు చేసినా, ప్రజలను అణిచివేయడానికి ప్రయత్నించినా భారత దేశం సహించదు. ఇది భారత ప్రభుత్వ గోవా విధానంలో ఒకభాగం; రెండోభాగం పోర్చుగల్ దురాక్రమణలకు సంబంధించింది. పోర్చుగల్ గనుక ఇక ఏ రూపంలో భారతదేశం ఎల్లలను అతిక్రమించినా, లేక భారత దేశీయ నౌకలు మొదలైనవాటిని హింసించినా కల్పించుకొనక తప్పదు. రక్షణమంత్రి శ్రీ మీనన్, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఈ విషయాన్ని గూర్చి లోక్‌సభలో విస్పష్టమైన ప్రకటనలు చేశారు.

గోవాలో పరిస్థితులేగాక, భారతదేశంపట్ల పోర్చుగల్ వైఖరికూడా తీవ్రతరం అయినందువల్లనే ప్రభుత్వం ఇప్పుడు ఈ విధానాన్ని ప్రకటించవలసి వచ్చింది; అంతేకాదు. ఆ విధానాన్ని అనుసరించి భారతదేశ సంరక్షణార్థం తగు చర్యలను కూడా అనుసరించవలసిన అవసరం పట్టింది. అనాదిగా గోవా సమీప సముద్రజలాల్లో భారత దేశం వ్యాపారపు నౌకలు రాకపోకలు సాగించుకుంటూనే వున్నాయి. భారతదేశానికి స్వాతంత్ర్యంవచ్చిన అనంతరం ఈ పదునాలుగేండ్లుగా కూడ ఈ వ్యవహారం ఇట్లాగే నడుస్తున్నది. అటువంటిసందర్భంలో ఇప్పుడు పోర్చుగల్ భారత వ్యాపారనౌకలపై ఎందుకు కాల్పులు సాగించింది? భారతీయుడైన ఒకవ్యక్తిని ఎందుకు చంపివేసింది? వీటికి ప్రత్యుత్తరం ఒక్కటే వుంది. నాటోమండలం అండతో కత్తులు ఝుళిపిస్తే, భారతదేశం ఊరుకుంటుందని పోర్చుగల్ పాలకుడు సాలజార్ ఆలోచన చేశాడు. కాని అది బెడిసికొట్టింది. ఫలితాన్ని అనుభవించక తప్పనిపరిస్థితి ఏర్పడింది.

పరిస్థితి ఇంతగా విషమించిన తర్వాతగాని సాలజార్ బ్రిటన్ మధ్యవర్తిత్వాన్ని అర్థించలేదు. ఇది అట్లా అర్థించి కూడా లాభంలేని పరిస్థితి. బ్రిటన్ ఇందులో ఏముఖంపెట్టుకొని మధ్యవర్తిత్వం చేస్తుంది? గోవా సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలని కోరడంలో అర్థం ఏమిటి? తాను ఎదుర్కొన్న ఎన్నిసమస్యలను బ్రిటన్ శాంతియుతంగా పరిష్కరించుకోగలిగింది? ముఖ్యంగా సాలజార్ వంటి మొండివునిపితో ఏసమస్య అయినా శాంతియుతంగా పరిష్కారం అయ్యే అవకాశం వున్నదా? అందుకు 14 సంవత్సరాల ఈమధ్య గోవాచరిత్రే తార్కాణం. 1960 లో నిరాయుధులు, అహింసాయోధులు అయిన భారతీయులను సాలజార్ కాల్పించివేసినప్పుడు ఈ బ్రిటన్ ఏమి చేసింది?

14 సంవత్సరాలు ఓరిమి వహించిన అనంతరమే భారత దేశం ఇప్పుడు ఈ నిర్ణయాలకు వచ్చింది. ఈ విధానంలో అంతర్జాతీయ సంప్రదాయాలకు విరుద్ధమైనది ఏమీ లేదు. భారతదేశంపై ఐదు గంటలవరకు సాగించిన దురాక్రమణను ప్రభుత్వం సహించింది, ఇక సహించదలచుకోలేదు. బ్రిటన్ ఈ విషయాన్ని పోర్చుగల్‌కు నచ్చచెప్పి, భారతదేశం నుంచి తొలగిపొమ్మని సలహా ఇవ్వవచ్చు; అందుకు ఎవరి అభ్యంతరమూ ఉండదు.

బ్రిటన్‌వంటి దేశాల ఆసరా చూచుకొనే పోర్చుగల్ ఈ సమస్యను భద్రతామండలికి నివేదిస్తానంటున్నది. అందుకు భారతదేశం జంకడం లేదు. భద్రతా మండలిలో నాటో సభ్యులు అధికంగా వుండవచ్చు. కాని సర్వసభ్యసభ సంగతికూడా ఆలోచించుకోవాలి. అందులో ఇప్పుడు పోర్చుగీసు వలసలనుగాని; మరే ఇతర వలస రాజ్యాన్నిగాని, సమర్థించేవారు ఎంతో మంది లేరు. వారితో వీరితో వాదిస్తున్నట్లు గోవా పోర్చుగీసు రాజ్యం అని అక్కడ వాదించి లాభం లేదు. అది సాక్షాత్తూ స్వర్గం అని చెబితే బ్రిటన్ నమ్ముతుందేమో గాని, మరో దేశం ఏదీ నమ్మదు. అంగోలాలో పోర్చుగీసుస్వర్గం సంగతి అందరికీ తెలిసిపోయింది. గోవా అందుకు భిన్నం అని ఎవరనుకుంటారు?

మన దేశంలో కొందరుగోవా సమస్యను, ఉత్తర సరిహద్దుల సమస్యను పోల్చి మాట్లాడుతున్నారు. నిజం ఆలోచిస్తే ఇక్కడ ఆ పోలిక అసంగతం అని తెలుస్తుంది. పోర్చుగీసు దురాక్రమణ మూడువందలఏండ్ల క్రిందటనే ముందు వదిలించుకొనడం యోగ్యంగా తోస్తుంది. ఇంతకీ ప్రభుత్వం ఒకదురాక్రమణను, మరో దురాక్రమణను వేరుచేసి చూడలేదు. భారత దేశంపై దురాక్రమణ జరిపిన అందరిని ప్రతిఘటించడానికే నిశ్చయించుకొన్నది. అందువల్ల కూడా ఇప్పుడు ఈపర్యాటుఅసంగతమై తోస్తుంది. ఏది ఎట్లా వున్నా భారత దేశంలోఒకమూల బూజుపట్టిన వలసపాలనాన్ని ఎవ్వరూ సహించరు.

ఢిల్లీకి మలయారాజు ఆగమనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8: మలయా రాజు యాంగ్ డి-పెర్టువాన్ అగోంగ్ రాణి రాజాపెరు మెస్సురితో కలసి నేటి మధ్యాహ్నం 12 గంటలకు బొంబాయినుండి న్యూఢిల్లీకి భారత విమానదళ ప్రత్యేక విమానంలో వచ్చారు.

గోవానుంచి పోర్చుగీస్ వారిని తరిమివేయాలి

—లోక్‌సభలో సభ్యులవాదం

న్యూఢిల్లీ, డిసెంబరు 7:

చైనాసమస్యను తాను చిన్నచూపు చూడలేదనీ, ప్రపంచ మారణహోమం ఒక్కటి మినహా, ఒక్కగోవాగాని, వంద గోవాలుగాని చైనా సమస్యతో సాటిరావనీ లోక్‌సభలో ఆరుగంటలసేపు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ మరొకసారి స్పష్టంచేశారు.

శ్రీ జగన్నాథరావు ప్రతిపాదించిన సవరణలో సహా భారతిప్రభుత్వ విదేశాంగ విధానాన్ని లోక్‌సభ సేడు ఆమోదించింది.

చైనా, పాకిస్తాన్, పోర్చుగల్‌ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ శ్రీ బల్‌రాజ్ మధోక్ (జనసంఘం) ప్రతిపాదించిన యింకో సవరణను సభ తిరస్కరించింది.

గోవాకు విమోచన కల్పించటం భారతదేశంయొక్క జన్మహక్కనీ, అది త్వరలోనే సిద్ధించగలదనీ ఆశిస్తున్నానని శ్రీమతి పార్వతీకృష్ణన్ (కమ్యూనిస్టు—ముద్రాసు) తెలియజేశారు.

పోర్చుగీస్ వలసలను గురించి యిటీవల జరిగిన సదస్సులో అర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ చేసిన ప్రసంగం, స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న అంగోలా, మొజాంబిక్ ప్రజలలో అనుమానాలకు దారితీశాయని ఆమె విమర్శించారు.

గోవాహద్దున భారత సైన్యాలు; మసానీ విమర్శ

మసానీ (స్వతంత్ర పార్టీ—బీహార్) మాట్లాడుతూ గోవా సరిహద్దుకు సైన్యాలను తరలించటంలోని ఔచిత్యాన్ని విమర్శించారు. హింసాత్మక పరిహద్దులో మన పరిస్థితిని బలహీనపరచే ఏ పనీ చేయరాదన్నారు.

గోవాలో గాని, అంగోలాలో గాని పోర్చుగీసు సామ్రాజ్యవాదాన్ని తుదముట్టించటానికితగినశక్తిలేనిది కనుకనే గోవాకు విమోచనమా లేక చైనాదురాక్రమణను విరగగొట్టటమా? యీ రెంటిలో ఏదిముందు ఏదివెనక అనే విషయాన్ని నిర్ణయించుకోటం ముఖ్యమని ఆయన చెప్పారు.

పోర్చుగీసు వారిపై తీసుకునే చర్య ఒకటిరెండురోజుల్లో ముగుస్తుందనుకోవటం తెలివితక్కువ మన మక్కడ యిరుక్కొనిపోయి, ఐక్యరాజ్యసమితి గనుక ఒక విజ్ఞప్తిజారిపోతే యుద్ధవిరమణ ఒప్పందాన్ని 'భారతదేశం' అప్పటికీ తిరస్కరించలేదు. కాబట్టి చైనాదురాక్రమణనే ముందు ప్రతిఘటించాలి.' అని శ్రీ మసానీ వాదించారు.

శ్రీ వాఢ్‌పాయ్ (పి యస్ పి మహారాష్ట్ర) శ్రీమసానీవాదాన్ని ప్రతిఘటిస్తూ గోవా విముక్తికి ప్రభుత్వం "శీఘ్రంగాను, సమర్థంగాను" వ్యవహరించాలని కోరారు.

గోవా పరిణామాలకు ఉత్తరబొంబాయి ఎన్నికలకు సంబంధం ఉన్నప్పుడు శ్రీ మసానీ సూచనకు పూర్వపక్షం చేస్తూ, యిది కేవలం అన్యాయమనీ అక్కడ కృష్ణమీనన్ గెలిచిన అది చాలా స్వల్పవిషయమనీ శ్రీ వాఢ్‌పాయ్ పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణం చర్య తీసుకోవానికి దేశం అంతా నిరీక్షిస్తూ ఉండటం అన్నిటికంటె ప్రధాన విషయమన్నారు.

చైనా తనదురాక్రమణను ఖాళీచేసే మనకు వారితో ఏ విధమైన ఒడంబడికా కూడా కుదుర్చుకోమని ప్రభుత్వం విస్పష్టంగా హామీ యివ్వాలని శ్రీ వాఢ్‌పాయ్ కోరారు.

శ్రీ డి. సి. శర్మ (కాం—పంజాబ్), గోవాకు విముక్తి కల్పించాలి.

శ్రీ బల్‌రాజ్ మధోక్ (జనసంఘం—ఢిల్లీ). పోర్చుగీస్ వారిని తరిమివేయటానికి ప్రభుత్వం సమస్త చర్యలు తీసుకోవాలి. గోవాలో చర్య తీసుకునేటప్పుడు ప్రభుత్వం పాకిస్తాన్‌నుంచి ఒకకంట కనిపెట్టి ఉండాలి.

శ్రీ మహావీర్ త్యాగి (కాం—ఉత్తరప్రదేశ్). గోవా విముక్తికి తీసుకుంటున్న కొన్ని చర్యలను గురించి యింతా ప్రచారం జరగటం బాగుండలేదు.

శ్రీ ఆర్. కె. ఖాదిల్‌కర్ (కాం—మహారాష్ట్ర); శ్రీ కోషీ మ్ ఆల్వా (కాం—మైసూర్)లు గోవా విషయంలో శ్రీ మసానీ ధోరణిని విమర్శిస్తూ ఒక పెంపగోవా దమననీతి అట్లా పెచ్చరిల్లి జరుగుతుంటే ప్రభుత్వం మాగూడా పూరుకోజాలదన్నారు.

శ్రీ నాథ్ పాయ్ (పి యస్ పి మహారాష్ట్ర) శ్రీమసానీవాదాన్ని ప్రతిఘటిస్తూ గోవా విముక్తికి ప్రభుత్వం "శీఘ్రంగాను, సమర్థంగాను" వ్యవహరించాలని కోరారు.

గోవా విముక్తికి ప్రభుత్వం ఖచ్చితమైన చర్య తీసుకోటానికి ప్రభుత్వం యింకా ఒక నిర్ణయానికి రానందుకు ఆశాభంగం వ్యక్తం చేశారు.

తరువాతి శ్రీ నెహ్రూ చర్చకు జవాబిచ్చారు.

ఆంధ్రలో జనసంఘం అభ్యర్థులు

58 అసెంబ్లీ, 10 లోక్‌సభ సీట్లకు నిర్ణయించిన పేర్లు

(స్వకీయ విలేఖరి)

తెనాలి, డిసెంబరు 6: ఆంధ్రప్రదేశ్ భారతీయ జనసంఘం పార్లమెంటరీ బోర్డు ఈనెల 2, 3 లేదీలలో (శ్రీ జె. చైయజ్ఞనారాయణ అధ్యక్షతన సమావేశమై రాష్ట్ర శాసనసభలో 58 సీట్లకు 10 లోక్‌సభ సీట్లకు తమపార్టీ అభ్యర్థులను నిర్ణయించి, వారిపేర్లను అఖిల భారతీయ జనసంఘం పార్లమెంటరీబోర్డు ఆమోదానికి పంపాలని, వీరు ఈనెల 16వ తేదీన గుంటూరులో సమావేశమై మిగిలిన సీట్లకు అభ్యర్థులను నిర్ణయిస్తారు

లోక్‌సభ సీట్లకు పేరు సిఫారసు చేసిన అభ్యర్థుల పేర్లు ఇవి:

హైదరాబాదు—వీరేంద్ర బహదూర్ సింగ్, సికింద్రాబాదు—శ్రీమతి సుశీలాదేవి విద్యాలంకృతి, వరంగల్లు—ఎల్. ఎస్. రాజు, విజయవాడ—బోను వంకటేశ్వరరావు, గుడివాడ—పెయ్యేటి వెంకటరావు, గుంటూరు—కొల్లి బసివిరెడ్డి, కావలి—జె. ఎస్. రామచంద్రమూర్తి, హిందూపురం—పి. వెంకటరమణ శిర్డ్, రాజమండ్రి—అవసరాల రామారావు, కాకినాడ—డి. ఎల్. ఎస్. జె. రాజు.

శాసనసభ అభ్యర్థుల వివరాలు ఇవి:

శ్రీకాకుళంజిల్లా నగరికటకం—దోల జగన్నాథం, విశాఖజిల్లాలో విశాఖపట్టణానికి—కె. ఎస్. ఎ. ఎస్. రాజు, అనకాపల్లి—ఎస్. సాగర్.

పశ్చిమగోదావరిజిల్లాలో పోలవరం—కె. ఎల్. నరసింహారావు, తూర్పుగోదావరిజిల్లాలో రాజమండ్రి—వెట్టా నాగరాజు, బూరుగంపూడి—బండి వీరన్న, పెద్దాపురం—పరకా ఉమాకరావు, పత్తిపాడు—స్వతంత్ర అభ్యర్థి ముద్రగడ వీరరాఘవరావునుబలపరుస్తారు. కాకినాడ—బచ్చు చినకమలమ్మ, అనపర్తి—ఆర్. ఎస్. ప్రసాదరావు, పిఠాపురం—పి. భాస్కరరామారావు, కొత్తపేట—విజయరామారావు, పగరం—భిమిడిపాటి వెంకటరత్నం, అల్లవరం—సి. హెచ్. వెంకయ్య.

కృష్ణాజిల్లాలో విజయవాడ దక్షిణం: గుడివాడ రామారావు, విజయవాడ ఉత్తరం—బైనీ అప్పారావు, పైలవరం—పి. వెంకటనరసారెడ్డి, తిరువూరు—కొత్తూరు నరసింహారావు. ఉయ్యూరు—టి. ఆర్. రామచంద్రరావు, మచిలీపట్నం—డాక్టర్ కె. బాంచారయ్య, బందరు—టి. సదాశివరావు, అవనిగడ్డ—బోగాది వెంకటేశ్వరరావు, కైకలూరు—కుడికిశెట్టి నరసింహారావు, ముదినేపల్లి—చలసాని చంద్రశేఖరరావు.

గుంటూరుజిల్లాలో గుంటూరు ఒకటి—తలం వెంకటఅప్పారావు, పెదకూరపాడు—కె. సూర్యప్రకాశరావు, నరసరావుపేట—జె. వై. నారాయణ, తెనాలి—ఎల్. వి. పి. ఆర్. వీరలేళ్లరెడ్డి, చీరాల—ఎం. బాపయ్య, వినుకొండ—గుత్తా సుబ్బారావు, నరసారావుపేట—బి. రవీంద్రనాథ్, ఒంగోలు—సి. హెచ్. వెంకయ్య లేక, వి. వెంకటేశ్వర్లు

నెల్లూరుజిల్లాలో కందుకూరు—క్వారటపు చిన్నబ్బి; కొండపి—సి. సంగంబాబు, గూడూరు—కె. రఘురామయ్య, పొదిలి—ఎం. శ్రీహరిరావు

చిత్తూరుజిల్లాలో ఏర్పేడు—వై. గంగాధర, అనంతపురంజిల్లాలో పెనుకొండ—డి. నంజయ్య, గుత్తి—ఎన్. విరూపాక్షి రెడ్డి, కర్నూలు జిల్లాలో కర్నూలు—ఎ. వేణుగోపాలరెడ్డి.

హైదరాబాదుజిల్లాలో సుల్తాన్ బజారు—ఎర్రమిల్లి సత్యనారాయణ, శేరంబజార్—డాక్టర్ ఎల్. వి. ఎస్. శర్మ, అసఫ్‌నగర్—బండారి వెంకట్రాం, హైదరాబాదు—డాక్టరు బి. ఎస్. భార్గవ, మల్కాజిగిరి—నరసింహశర్మ, పత్తిగడి—ఎ. బాలరెడ్డి, ముషీరాబాద్—ఎ. లక్ష్మీనారాయణ, సికింద్రాబాదు—వి. రామారావు, సికింద్రాబాదు కంటోన్మెంటు—ఎ. లక్ష్మీనారాయణ, జూబ్లీహిల్స్—డాక్టర్ ఎల్. వి. ఎస్. శర్మ.

వరంగల్లు జిల్లాలో వరంగల్లు—వి. వెంకట్రామనరసయ్య, వర్ధన్నపేట—లింగాల రామచంద్రారెడ్డి, పాలకుర్తి—పిన్నింటి నారాయణరావు, పెద్దపల్లి—మంగ శ్రీహరి.

నల్లగొండజిల్లాలో దేవరకొండ—కె. శంకరయ్య, ఆలేరు—కె. లక్ష్మీనారాయణ శర్మ, భువనగిరి—సుంకెపరపు సత్యనారాయణ.

ఖమ్మంజిల్లాలో పాల్వంచ—ఎం. నరసింహారావు.

కాంగో రగడ:

కార్యదర్శి ధాంట్‌కు రష్యాతో పేచీ తీస్తుందా?

[శ్రీ లియో ఎల్. హాల్డిన్]

సమితి శాశ్వతిక ప్రధాన కార్యదర్శి ఉ. ధాంట్ రష్యాను సవాలు చేశారు. దాన్ని రష్యా అంగీకరించింది. ఐతే దీని పరిణామం యేలా వుంటుందో? రష్యా యిప్పుడు మళ్ళీ వెనుక హామరీ షెల్డ్ మీద కత్తులు దూసినట్లే ధాంట్ మీదకూడా వైరంపూనుతుందా? అన్నదింకా తెలియలేదు. పరిశీలకుల వుద్దేశం ప్రకారం ఈ సంగతి ధాంట్‌కు కాంగో శాంతిస్థాపనలో లభ్యంకాగల విజయాన్ని ఫలితాన్నిబట్టి వుంటుందని అనుకుంటున్నారు. ఇటీవల భద్రతా మండలిసమావేశంలో కాంగోమీద జరిగిన చర్చలో "ఉ. ధాంట్" "మా పోక్" ల ముమ్మగల తేడా తేటతెల్లమయింది. ఇందుకు కారణాలు యివి: ఆఫ్రో ఆసియా దేశాలైన లైబీరియా, సిలాన్ ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లు మూడూకూడా భద్రతామండలిని సమితికి కాంగోలో సమితి చర్యలకు పూర్తి అధికారాన్ని ఇచ్చి అవసరమైతే బలప్రయోగం ద్వారా సమస్యను పరిష్కరించేలా చేయమని కోరాయి. అమెరికా ఇదే దృక్పథాన్ని మరింత విస్తృతపరిచి, సమితికి కాంగోలో కావాలనుకునే అధికారంలాంటిదాన్నే స్టాన్‌విల్లీ గిజెంగా విషయంలోకూడా చర్యలు తీసుకుందికి వుండేలా చూడాలనికోరింది. అంతేకాదు అది సమితి ప్రధానకార్యదర్శి కాంగో సేనను గురించి తొలుత కటాంగాయిలో మోంచేతో శాంతియుత సర్దుబాట్లద్వారా సమస్యపరిష్కారం జరిగేలా చూడాలనికూడా అమెరికా అడిగింది. కాని రష్యా కేవలం పోలీసులు తొలగించాలని మాత్రం అభిలషిస్తున్నందున అమెరికా సవరణలను వీటోతో చేసినందింది. దాంతో అమెరికా తన ప్రతిపాదనను నెగ్గకపోయినా, అసలు ఆఫ్రో ఆసియా దేశాలు చేసిన తీర్మానానికి వోటు వేసింది. ఒక సందర్భంలోనే శ్రీ ఉథాంట్ తన ప్రకటనచేస్తూ అందులో తాను తీర్మానంలో ఏమేం వున్నాయో అన్నీ అమలు జరిగేలా చూస్తానని, రష్యా వీటో చేసిన న్యాయపరాలలో కూడా అమలు జరుగవల్సినవి వుంటే అవికూడా జరిగేలా చూస్తానని" చెప్పారు. రష్యా సమితి సచివాలయంపై చేసిన ఆరోపణలను కూడా ఖండించారు. అన్ని దేశాలు ఆర్థికంగా సమితిని బలపర్చాలని, తద్వారా కాంగోలో సమితి తీసుకుంటున్న చర్యలను బలపర్చాలని కోరారు. రష్యా ఫ్రాన్సులు యిందుకు తిరస్కరించాగు.

రష్యా ప్రతినిధి అయిన శ్రీ వాలెరియన్ జోరిన్ వెంటనే సవాలను అందుకుని కార్యదర్శిని ప్రతిఘటించారు.

"కాంగోలో సమితి గాని, లేదా సమితి కార్యదర్శిగాని, ఆమోదం పొందిన నిరయాల ప్రకారం నడుచుకోవాలిగాని, ప్రతివాదించబడిన నిర్ణయాలను అవి ఆమోదించబడక పోతే అనుసరించ కూడదని" ఆయన అభ్యంతరం చెప్పారు.

అదే సందర్భంలో ఆయన ఒక హెచ్చరికకూడా చేశారు. "ఒకవేళ వారుగనక ఆమోదించబడిన తీర్మానాలను యథాతథంగా అనుసరించక పోతే, దానికి సభ్యుల ప్రవర్తనపాలాల భావాలను అంటకట్టి తిననుగుణంగా మార్చి ఆచరణలోనికి తేవాలని ప్రయత్నం చేస్తే అది చాలా శోచనీయమైన పరిస్థితులకు దారితీస్తుంది."

అదేవిధంగా రష్యా కొత్తిడి క్రింద నే కొత్త శాశ్వతిక సమితి ప్రధాన కార్యదర్శిగా ఉ. ధాంట్ నిలబడవల్సి వచ్చింది. అందుకు ఆయన సిదపడ్డాడు కూడాను. తనకు భద్రతా మండలిపట్ల విశ్వాసమున్నదనీ, సమితి సచివాలయ సిబ్బందిమీద కూడా అంతే నమ్మకముందనీ. సమితి సచివాలయానికి యిప్పటికేదంతిణ అక్కర్లేదని అన్నారుకూడాను.

ఉ. ధాంట్ పదవిలోనికి వచ్చిందగ్గర్నుంచీ ఆయనకు సమితి సిబ్బందిమీద గల నమ్మకమూ, వారిపట్ల తనకుగల అభిమానమూ గురి తెలుస్తూనే వున్నాయి. తొలిసారిగా ఆయన సమితి ప్రధాన కార్యదర్శిగా బడ్జెటుసంఘ సమావేశంలో పాల్గొన్నాగు ఆయన గందరగోళంగావున్న సమస్యలను ఏడాదిపాటు పరిశీలించడానికి అనుమతి తీసుకున్నారు. ఆయన వెంటనే సమితిసిబ్బంది జీతాలను పెంచాలనికూడా కోరారు. ఎందుకంటే "ఎంతో క్లిష్టమైయి పనులకు మనం అత్యంత సమర్థులైనవారిని తీసుకోవాలి" అన్నారాయన.

దీంతో హామ్మర్షెల్డ్ మృతితో నిరుత్సాహపడ్డ సిబ్బంది ఉ. ధాంట్ తనకు తగిన ప్రధానాధికారిఅని భావించి ఉత్తేజితులయ్యారు. ఆవిధంగా సమితి కొత్త కార్యదర్శికి మంచి ఖ్యాతి కూడా వచ్చింది. ప్రపంచవ్యవస్థపైనం తెలిసిన ఎవరేనా తన సిబ్బంది విశ్వాసాన్ని చూరగొనాలని ఉ. ధాంట్ చేసిన యీ చర్యను హర్షిస్తారు.

నిజంగా పదవిలోనికి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇంతి తొందర్లో రష్యాను సవాలుచేయగల ఉ. ధాంట్ సామర్థ్యం శక్తిగుంపడలు కొందరికి ఆశ్చర్యం కలిగించవచ్చును. చాలామంది పరిశీలకుల భావన యేమిటంటే, ఉ. ధాంట్ చర్యే యుక్తమైనదనీ ఆయనకు ఆఫ్రో ఆసియాలు దన్ను సమితిలో బాగా వుంది. ఎందుకంటే యిదే కదా మొదటిసారి, ఆఫ్రో ఆసియా దేశాలకు చెందిన వ్యక్తి సమితి ప్రధాన కార్యదర్శి అవడం. అందులోకి యిదం సామాన్యమూ కాదు. రష్యన్లమీద, అమెరికన్లమీద, యూరోపియన్లమీద అందరి మీదా సాయకత్వం కదా.

అంతేగాక ఉ. ధాంట్‌కిపట్టినదేశాల దన్నుకూడా వుంది. ముఖ్యంగా అతనిని అమెరికా బలపరుస్తుంది. కాంగోలో శాంతిస్థాపన విషయంలో సమితి వుద్దేశాలతో వాషింగ్‌టన్ ఏకీభవిస్తూంది సాధ్యమైనంతవరకూ.

ఆవిధంగా కొత్త ప్రధానకార్యదర్శికి అందరి అండదండలూ వున్నట్లే. కాని కమ్యూనిస్టు వర్గం మాత్రం యిందులో కలియదు. అందుకనే రష్యా ముఖాముఖి "ధాంట్"ను ఎదుర్కొడాన్ని అప్పుడే ప్రారంభించడం లేదు. ఎప్పట్లో హామరీ షెల్డ్‌ను ఎదుర్కొని అల్లరి పెట్టినట్లే ఉ. ధాంట్‌ను కూడా రష్యా ఎదుర్కొంటుందో పరిశీలకులింకా అందనా వేయలేకపోతున్నారు. అందుకు అవకాశం వుందిగాని జరగడం మాత్రం "ధాంట్" చర్యలమీద భారీ కార్యక్రమంమీదా ఆధారపడి వుంటుంది.

అయితే ఒక్కక్కటిగను నించాల్సి వుంది. ఉ. ధాంట్ ప్రపంచశాంతి భద్రతల దృష్ట్యా ఎట్టి పక్షిపాతమూలేకుండా [పశ్చిమ దేశాలతో కలిసిగాని లేదా కలియకపోయినా ఫర్వాలేదు]-ప్రవర్తిస్తూఎంత కాలంఉంటాగో అంతకాలం ఆయనకు రాగల భంగపాటువుండదు. ఎందుకంటే ఆయనను ఆఫ్రో ఆసియా రాజ్యాలు బలపరుస్తాయి. ఇది చాలా అతను పరిస్థితులకు తట్టుకుని నిలబడడానికి.—

—[ఎఫ్. ఎన్. ఎస్]

జాడయ్ విల్లీ కంట్రోలు కేంద్రం విధ్వంసం

సమితి విమానాల చర్య: గూఢాలపై, అమెరికావిమానాలపై కటాంగా కాల్పులు

ఐక్యరాజ్యసమితి, (న్యూయార్క్), డిసెంబరు 8:

జాడయ్ విల్లీ (కటాంగా)విమానాశ్రయం కంట్రోలు కేంద్రాన్ని ఐక్యరాజ్యసమితి విమానాలు నిన్న ధ్వంసం చేసివేసినవని, కోల్వెజీలోని ఇంధనం గిడ్డంగిని ప్రేల్చివేసినవని, నాలుగు ఇంజన్‌లుకల కటాంగా విమానాన్ని అగ్నిజ్వాలల కర్పించినవని సమితి గత రాత్రి ఇక్కడ ప్రకటించింది.

ఐక్యరాజ్యసమితికి చెందిన భారత, స్వీడన్ జెట్ విమానాలు కటాంగా సైన్యం పడుతున్న రెండు లారీలను ధ్వంసం చేసినవని, విమానవిధ్వంసక శతఘ్నిని, ఎలిజబెత్ విల్లీ సమీపానగల చిన్న విమానాశ్రయాన్ని నిర్మూలించడానికి ప్రయత్నించినవని లియోపాల్డ్ విల్లీలో నిన్న ప్రకటించారు.

తమ విమానాలకు బాంబులు సఫలయి చెయ్యబడలేదని బ్రిటన్‌ను సమితి అభ్యర్థించింది.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం (న్యూయార్క్) చేసిన ప్రకటనలో క్రింది విషయాలు కలవు.

"కొల్వెజీవద్ద సమితి విమానాలు తీసుకొన్న చర్య ఫలితంగా ఒక హెలికాప్టర్, కొన్ని భవనాలు ధ్వంసమైనాయి.

"సమితికి చెందిన రెండు విమానాలు చిన్నతరహా కాల్పులకు గురైనవి. సమితి జెట్ విమాన సిబ్బందికి చెందిన ఒక నేవిగేటర్‌కు కాలుపై దెబ్బతగిలింది.

ఎలిజబెత్ విల్లీ, డిసెంబరు 8: ఎలిజబెత్ విల్లీ శివార్లలో నిన్నకూడా భీకర సమరం సాగింది. సమితిదళాలకు, కటంగాదళాలకు బిదబలేదీనుంచి భయంకర సంఘర్షణలు జరుగుతున్నవి.

ఫామిన్ కోడ్ సవరణ ఆలోచన

ఉపముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 8: కొలనుగుణముగా ఫామిన్‌కోడ్‌ను సంస్కరించాలని ప్రభుత్వమువారు ఆలోచిస్తున్నట్టు ఉపముఖ్య మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి నేడు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో చెప్పారు.

శ్రీ స్వర్ణ చేమయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ ఇందు సమితిమీద ఒక సంఘం ఏర్పాటు చేయబడిందనీ, సంఘం 16 సార్లు సమావేశమై నివేదికను నికరంచేసి 1961 జులై 10న ప్రభుత్వానికి సమర్పించారనీ ఇంతేలో శాసన క్రోడీకరణ సంఘం ఏర్పడిందనీ ఉపముఖ్యమంత్రి చెప్పారు.

ఫామిన్‌కోడ్ కమిటీ నివేదిక ప్రస్తుతము శాసనక్రోడీకరణ సంఘంవారి పరిశీలనలో వుందని అన్నారు.

పురపాలనశాఖ మంత్రి శ్రీ యం. నరసింగరావు నేడు శాసనసభలో విజయవాడకు కృష్ణానదినుండి నీరు సరఫరా చేసేవిషయం ఇంకా సమగ్ర పరిశీలనలో వుందనీ ప్రధాన ఇంజినీరునుండి నిర్దుష్టమైన ప్రతిపాదనలు అందగానే దేవరిమీద చర్యతీసుకుంటారని శ్రీ విశ్వేశ్వరరావుకు తెలియజేశారు. ఈ ఇరిగేషనకు 1 కోటి 50 లక్షలు ఖర్చు అందనా వేశారు. భీమా సంస్థనుండి అప్పుచేయుటకు పురపాలక సంఘానికి అనుమతి ఇచ్చే విషయం కూడా అప్పుడే పరిశీలించబడుతుందని అన్నారు.

లేఖలు

కడపజిల్లా సంక్షేమ ఉపాధ్యాయులు

ఆర్యా!

కడప జిల్లాలో అన్ని మేనేజిమెంట్ల క్రింద గల ఉపాధ్యాయులకు నూతన వేతనాలకు సంబంధించిన బకాయిలు అందినప్పటికి, సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన టీచర్లకు మూడేళ్లు గడిచినా, ఇప్పటికీ బకాయిలు రాలేదు. దీనిని గురించి ఎప్పుడు అడిగినా అలాట్‌మెంట్‌రాలేదనిఅధికారులుచెబుతున్నారు. అందరి ఉపాధ్యాయుల అలాట్‌మెంటుకురాని ఆక్షేపణ మాకు రావడం బాధగా వుంది. పదేళ్ళపైబడిన సర్వీసుగల ఉపాధ్యాయులకు ఇంతవరకు ప్రొబేషనుపండు ప్రారంభించకపోవడం, ఒక్క ఇంక్రిమెంటు కూడా ఇవ్వకపోవడం భాధ్యకాదు. మా పాఠశాలలను సమితులకు అప్పగించారుకాని, బకాయిల బిల్లులు సమితులకు పంపలేదు. జిల్లా సంక్షేమాధికారులు తరచుగా మారడం, కొత్తగా వచ్చిన వారికి ఈ సమస్య అవగాహన కాకపోవడం కూడా ఈ బకాయిలు మూడేళ్లుగా జరుగుతూ వుండడానికి కారణంఅయింది. కనక ప్రభుత్వం జోక్యం పుచ్చుకొని సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని మనవి చేస్తున్నాము.

—పి. ఎస్. దానియేలు, అధ్యక్షుడు, కడప (జిల్లా సంక్షేమ ఉపాధ్యాయ సంఘం)

* * *

కుట్టుపనివారల దుస్థితి

ఆర్యా, ఈవారంలో ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాలలో పెద్దల అశ్చర్యమునకు చేతివృత్త

బంజరు భూముల పంపిణీ కార్యక్రమం

రెవిన్యూబోర్డు అభిప్రాయాలపై నిరీక్షణ: ఉప ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 8:

రాష్ట్రంలో బంజరుభూముల పంపకము సందర్భముగా నిర్ణయించిన గడువు పొడిగించాలా లేదా అనే విషయమై జిల్లా కలెక్టర్లు, రెవిన్యూబోర్డువారు ఇచ్చే అభిప్రాయాలపై ఆధారపడి ప్రభుత్వము త్వరలో నిర్ణయం చేస్తుందని ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి నేడు రాష్ట్రశాసన సభలో అన్నారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ జి. మాధవనారాయణ శాసనసభ 74 వ నిబంధన క్రింద ఇచ్చిన తీర్మానానికి జవాబుగా ప్రకటన చేస్తూ ఉపముఖ్యమంత్రి ఇంకా ఈ క్రింది వివరాలు చెప్పుచూనారు:

"1954 నుండి ఈ బంజరు భూముల పంపకము జరుగుచు నేవున్నది. ఈ కార్యక్రమాన్ని త్వరితగతిని పూర్తి చేసే ఉద్దేశ్యముతో 1960 మేలో ప్రభుత్వము ఒక ప్రత్యేక పథకాన్ని వేసి ఒక సంవత్సరములోగా ఇది పూర్తి చేయాలని ఆదేశాలు పంపింది. ఈ నిర్ణయం పట్టిలతలనే ఇచ్చింది. 1960 మే నెలకు పూర్వం మొత్తము అరు సంవత్సరాలలో అగు తులు 56 వేల యకరాల బంజరు పంపకము జరిగితే 1960 మేనుండి 1961 సెప్టెంబరు ఆఖరుకు (ఒక సంవత్సరం పైచిలుకు) దాదాపు ఏడులక్షల 76 వేల యకరాల బంజరుభూమి పంపిణీ గావింపబడినది. దీనికి కారణము ప్రభుత్వము ఈ కార్యక్రమ నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని నియమించడమే. ప్రభుత్వ తీర్మాన ప్రకారము ఇంతవరకు సంచిందిపోను ఇంకా 12,69,984 యకరాలు బంజరు భూమి పంపకానికి వున్నదని తేలింది. సాధ్యమైనంత త్వరలో ఈ భూమి పంచాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యము. పంపకానికి ప్రభుత్వము నిర్ణయించిన గడువు ఈ సెలాఖరుకు ముగుస్తుంది. జిల్లాకలెక్టరు, రెవిన్యూ బోర్డువారు భవిష్యత్ కార్యక్రమం విషయమై తమ అభిప్రాయాలను తెలియజేస్తారు. అవి అందిన తరువాత ప్రభుత్వము గడువు పొడిగించే విషయమై నిర్ణయం తీసుకుంటుంది."

అమ్మకం పన్నుసవరణలు

రాష్ట్రంలో అమ్మకపుపన్ను సవరణచట్టానికి వ్యతిరేకముగా వర్తకులు, వ్యాపారులు చేస్తున్న ఆందోళన విషయమై శ్రీ జి. యలమందారెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య, మరొక నలుగురు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభాపతి శ్రీ కాళేశ్వరరావు నిరాకరించారు.

ఈ విషయమై ఆర్థికమంత్రి ఈ నెల 11 వ తేదీన సభలో ప్రకటనలు చేయనున్నారనీ, అంగుళవలన ఇప్పుడు ఉత్తరాలు అవసరములేదనీ ఆయన అన్నారు.

కనీసవేతనాల అమలు

వివిధ పరిశ్రమలలో కనీస వేతనాలు అమలుజరిగేలాగు చేయగలిగా రాష్ట్రాలు మూడూ కలిసి పరిశ్రమల అవరణల చట్టమును అమలుజరిపే విషయం ఆలోచిస్తున్నట్లు కార్మిక మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో చెప్పడంగాగా.

రాష్ట్రంలోని బీడీ పరిశ్రమలో కనీస వేతనాలు అమలుజరగక పోవడాన్ని గూర్చి ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్య 74 వ నిబంధనక్రింద ఇచ్చిన ప్రతిపాదనపై ఒక ప్రకటన చేస్తూ మంత్రి ఇలా అన్నారు: "బీడీపరిశ్రమలలో కనీస వేతనాలు ఇవ్వడములేదు అనేది నిజమే. ఈ విషయంగా ప్రభుత్వము మొదట ఒక ఉత్తర్వు జారీచేసింది. కాని అది లోపభూయిష్టముగా నున్నందున మరొక ఉత్తర్వు జారీ చేయవలసి వచ్చింది. ఈ రెండవ ఉత్తర్వుకూడా చట్టాన్ని అనుసరించి సక్రమముగా లేకపోవడము జరిగింది. పైగా యజమానులు కోర్టుకుకూడా వెళ్లి నిలుపుదల ఉత్తర్వు తెచ్చుకున్నారు. ఈ పరిస్థితులలో ఈ ఉత్తర్వునుకూడా ఉపసంహరించి కొత్తగా ప్రకటనచేయాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది.

"ఒక పరిశ్రమలో ప్రభుత్వము నిర్ణయించిన కనీసవేతనాలు ఆయా పరిశ్రమల యజమానులు చెల్లించేట్లు చేయడానికి మార్గాలేమిటో గూడా ఆలోచిస్తున్నాము.

గోవాలో పోర్చుగీస్ సేనలు: మీనన్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 7

గోవా పరిసరాలలో 2,500 మంది, దామన్‌వద్ద 1000 మంది, పోర్చుగీసు సైనికులు వున్నారని, దయ్యూ వద్ద 500 మంది పోర్చుగీసువారు, 2,000 మంది ఆఫ్రికన్ దళాలు వున్నాయని శ్రీ మీనన్ చెప్పడంగాగు. రెండుపోర్చుగీసు నౌకలుకూడా వున్నాయని తెలియజేశారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.

ముఖ్యమంత్రి విశాల దృష్టి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 8: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య తమను చూడటానికి వస్తున్న ప్రజలు, ప్రజాప్రతినిధులను ఆప్యాయంగా పలకరించి, కుశలప్రశ్నలు వేసి, వారి విజ్ఞప్తులను వింటున్నారు.

ఒకపక్క శాసనసభ, మరొకపక్క విధానపరిషత్ సభలు జరుగుతూనే వున్నా ఆయా ప్రాంతాలనుంచివస్తున్న విజ్ఞప్తులను ముఖ్యమంత్రి శ్రద్ధతోవిని తగుచర్య తీసుకుంటున్నారు.

అమెరికన్ విమానం దగ్ధం

టోక్యో, డిశంబరు 7: అమెరికా విమాన మొకటి క్యుషూద్వీపాన్ని ఇతర జపాన్ విమానాశ్రయాన్ని చేరుకుంటూండగా, హఠాత్తుగా మంటలు లేచి బద్దలయి పోయింది. అందులో ప్రయాణిస్తున్న నలుగురు జపానీయులు నిలువునా కాలిపోయారు. విమానాన్ని నడుపుతున్న అమెరికన్ పైలట్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. విమానం క్రిందపడి పోతున్నప్పుడు కొన్ని ఇళ్ళకు గుద్దుకోవడంవల్ల అవి కూడా కాలిపోయాయి.

త్రైవార్షిక ప్రణాళిక ఆఖరికి అన్ని రాష్ట్రాల్లో మద్యనిషేధం

రాగల సమావేశంలో 50 శాతం కేంద్రం విరిస్తుందని దతార్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 8: రాష్ట్ర ప్రభుత్వాలకు మద్యనిషేధం అమలు చెసినందువల్ల వచ్చే ఎక్సైజు రెవిన్యూలో నష్టాన్ని ఏభై శాతం మేర కేంద్రప్రభుత్వం భరిస్తుందనీ అంతకంటే ఎక్కువ మేరకు పరిహారాన్ని కోరే రాష్ట్రాలలో ఈ త్రైవార్షిక ప్రణాళిక జరుగుతున్నాయ"ని లోక్ సభలో నేడు శ్రీ బి. ఎన్. దాతార్ చెప్పడం జరిగింది.

ఇందుపై ఆఖరి నిర్ణయం రాష్ట్రాల కార్యక్రమం తెలిసిన తర్వాత తీసుకోబడుతుంది. ప్రస్తుతం కేంద్ర మద్యనిషేధ సంఘం సూచనల ననుసరించి, ఆయా రాష్ట్రాలు మద్యనిషేధానికి అవసరమైన కార్యక్రమాలనురూపొందిస్తున్నాయని, మూడో ప్రణాళిక ఆఖరయ్యేసరికి, అన్ని రాష్ట్రాలలోను మద్యనిషేధం అమలు కాగలదనీ శ్రీ దాతార్ చెప్పారు.

శ్రీ సింహాసన్‌సింగ్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ దాతార్ కేంద్రపాలిత ఢిల్లీ క్లబ్బులలో మద్యపానీయాల విక్రయంమీద కొన్ని నిర్బంధాలు అదుపు అమలు చేసేటందుకు తగిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నదన్నారు.

ప్రభుత్వం యివ్వదలచుకున్న పరిహారం; ప్రస్తుతం మద్యనిషేధాన్ని అమలు చేస్తున్న రాష్ట్రాలకు వర్తిస్తుందా అని శ్రీ సంపత్ అడగ్గా శ్రీ దాతార్ "అన్ని రాష్ట్రాలకు వర్తిస్తాం అన్నారు."

"పనివారులకు భోజనపదార్థమైన "పులి తిరవాణి"ని నిషేధపానీయాల నుండి తొలగించాలని వెనుకబడ్డ జాతులవారి నివేదికలో పేర్కొన్నారు దానికి ప్రభుత్వం ఆమోదిస్తుందా?" అనగా "ఆ నివేదిక అందలేదనీ, దానిమీద ఆలోచన జరుగుతుం"ని మంత్రి జవాబు చెప్పారు.

ఎన్నికల ప్రచారానికి ప్రభుత్వకార్ల వినియోగం

శాసన పరిషత్‌లో ఆర్థికమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 8:

"ఎన్నికల ప్రచారానికి వెళ్లినపుడు మంత్రులు ప్రభుత్వపు కార్లు వాడరనే నేను అనుకొంటున్నాను. ఇప్పుడు మంత్రులు జిల్లాల్లో పర్యటనకు వెళ్లారంటే చేసే ప్రసంగాలలో ప్రభుత్వముచేసే కార్యక్రమాలనుగూర్చి చెపుతూవుంటారు. మరి ప్రభుత్వము కాంగ్రెసు ప్రభుత్వమే గనుక కాంగ్రెసు ఈ మేలుచేస్తోం దంటారు. దానినిగూర్చి ఎక్కువ ఆందోళన అనవసరం" అని ఆర్థికమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి ఇవాళ విధాన పరిషత్‌లో 61.62 అదనపు పద్దులపై నేడు జరిగిన చర్చకు సమాధానంగా చెప్పారు.

ఆర్థికమంత్రి ఇంకా ఇల్లా అన్నారు: "రాయలసీమలో ఖాయిలుగూర్చి శ్రీమతి రామమనోహరమ్మగారు చెప్పారు. ప్రభుత్వము ఈ సందర్భములో చేయగలిగిందంతా చేస్తూనేవున్నది. అనంతపురం జిల్లాలో ఖాయిలివారణ కార్యాలకు ముగురు పదిలక్షలు తిరువాణి మరొక పదిలక్షలు మంజూరుచేశారు. పేదవారికి ప్రభుత్వముపూగా ఏర్పాటుచేసే న్యాయసలహా సహాయము విస్తృతము చేసే విషయమై ప్రభుత్వదృష్టిలో నేనే వున్నది. ఇక కోరుకొండలో సైనిక పాఠశాల నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వము ఈ ఏడు 18 లక్షలు వచ్చేఏడు మరో 18 లక్షలు కొన్ని పనుల కార్యాలకోసము ఖర్చు చేస్తోంది. సైనిక పాఠశాలలో అంధ్ర విద్యార్థుల సంఖ్య పెరగడం అవసరం. ఇది చాలా అవసరమైన వ్యయమే నని నేను చెప్పగలను.

రాజధానీ నగరములో మొన్న జరిగిన హత్య విషయంలో పోలీసుశాఖవారు శ్రద్ధతో దర్యాప్తు చేస్తున్నారని వార్త వచ్చింది. నదీజలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ హక్కులను నిలబెటుకోవడానికి ప్రభుత్వము తగుశ్రద్ధతో పని చేస్తూనే వున్నారు. ఇక్కడ ఉపాధ్యాయులకు బట్వాడాచేసే జీతాలు ఆలస్యము అవుతున్నదనే ఆరోపణ విషయమై ప్రస్తావించి "గతవిడాదిచేసిన 14½ కోట్ల కేటాయింపు చాలలేదు. తరువాత మరో రు 68 లక్షలు మంజూరు చేసినందున వారికి త్వరలోనే జీతాలు ముట్టగలవని నమ్ముతున్నాను. రాజధానిలో మరొక పారిశ్రామిక నగరాన్ని ఫలక్‌నామా ప్రాంతములో ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష నాయకులు చేసిన సూచనను ప్రభుత్వము జాగ్రత్తగా ఆలోచిస్తుంది.

వాతావరణం

మద్రాసు, డిసెంబరు 8: రేపు సాయంత్రంవరకు వాతావరణం ఆంధ్రప్రదేశ్‌లో పొడిగా వుంటుంది. మద్రాసు నగరంలో ఒకటి రెండు జల్లులు పడవచ్చు.

434 లక్షల వ్యయంతో విజయవాడ అభివృద్ధి

ప్రత్యేకోద్యోగి శ్రీ అజిత్‌సింగ్ పథకం

విజయవాడ, డిసెంబరు 8: విజయవాడ పట్టణాన్ని సౌందర్యంగా తీరి దిద్దేందుకు తృతీయ ప్రణాళికలో రు 4 కోట్ల 34 లక్షల రూపాయల మేరకు అనేక పథకాలను ప్రత్యేకోద్యోగి శ్రీ అజిత్‌సింగ్ సిద్ధంచేశారని పురపాలక వ్యవహారశాఖ డైరెక్టరు శ్రీ నారాయణచెట్టి నిన్న సాయంకాలం 'ఆంధ్రపత్రిక' ప్రతినిధికి తెలిపారు.

డైరెక్టరు ప్రత్యేకోద్యోగితో కలసి పట్టణంలోని అభివృద్ధి కార్యక్రమాలను చూశారు. ప్రత్యేకోద్యోగి కృషికి ఆయన సంతృప్తి తెలిపారు.

రైల్వేల సత్వరాభివృద్ధి: మొత్తం 940 కోట్లు 3 ఏళ్లలోనే ఖర్చు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, డిశంబరు 8:

రైల్వేల అభివృద్ధికి మూడవ ప్రణాళిక తాలూకు 5 ఏండ్లలో ఖర్చు పెట్టేందుకు కేటాయించిన 940 కోట్ల రూపాయలను 3 సంవత్సరాలలోనే ఖర్చుచేసి, కార్యక్రమాన్ని త్వరితగతి చేందుకు ప్లానింగ్ కమీషన్ రైల్వేబోర్డుకు అనుమతి ఇచ్చింది.

అప్రమత్తత అవసరం

పరిస్థితులనుబట్టి గోవాలో చర్యలు: లోక్‌సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 8: గోవాలో పరిస్థితులు ఎట్లా మారుతూవుంటాయో చూచుకొని అందుకు తగిన విధముగా చర్యలు తీసుకుంటూ అప్రమత్తముగా వుండవలసిన అవసరం భారతదేశానికి వున్నది అని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక్ సభలో ప్రకటించారు.

నేడు లోక్ సభలో పోర్చుగల్ కు గోవా నుంచి నౌకలు గమనమవుతున్నాయని కోరుతూ ఒక శ్రీమతి ఖాన్ని పంపాలని ఒక సభ్యుడు లేచిన తీర్మానంపై చర్చ జరుగుతూవున్న సందర్భములో ప్రధానమంత్రి కల్పించుకొని ఈ ప్రకటన చేశారు. "ఎప్పుడు ఏమి చర్యను ప్రభుత్వముఅవలంబిస్తుందో నేనుఇప్పుడు చెప్పలేను కాని ఈ చర్య తీసుకోవచ్చు, ఈ చర్య తీసుకోగూడదని ప్రభుత్వము పెటుకోడంలేదని"కూడా శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు.

ఇటికొక సైనికుడు

బెల్గాం, డిసెంబరు 8: తమ సైన్యములో గోవనులు ఎవరు చేరకపోవడము చూచి పోర్చుగీసు అధికారులు కుటుంబానికి ఒకమనిషి చొప్పునవిధిగా సైన్యములో చేరాలని ప్రజలను నిర్బంధిస్తూ వుత్తర్వులు జారీచేసినట్లు తెలుస్తున్నది.

సైన్యములో చేరినవారికి కొండ తెవ్వెనెత్తికి ఎత్తుతామని ఊరించినా ఎవరూ సైన్యములో చేరడంలేదు. అందేగాక తమ క్రిందనిచేస్తున్న సివిల్ వుద్యోగులయందు కూడా పోర్చుగల్ కు అపనమ్మకము ఎక్కువైపోతున్నది. పోలీసుబలంతో గూడా సైన్యములోవున్న గోవనులలో కూడా పోర్చుగీసువారికి నమ్మకము తగ్గిపోయింది. కాబట్టి ఇప్పుడు వారు గోవాలో పనిచేస్తున్న తెలజాతి ప్రముఖులకు అధికమైన రక్షణలను ఇస్తున్నారు.

దీనికితోడు గోవాలో కార్మికులలో కూడా ఆందోళన చెలరేగుతున్నది. అక్కడనగరాలలో పనిచేస్తున్న భారతీయులను తిరిగి స్వదేశానికి అధికారులు వెళ్లనివ్వడములేదు. కార్మికులు ఇల్లాకదిలి పోతే గోవా ఆర్థికవ్యవస్థ దెబ్బతిని పోతుందని భయపడుతున్నారు.

అజిత్ నిర్బంధం

లిస్బోవాల్ బిల్లీ, డిసెంబరు 8 — కటంగాలో పట్టుకొన్న భారతీయ సేనాని మేజర్ అజిత్ సింగ్ ఎలిజబెత్ విల్లీలోని మాస్టార్ శిబిరంలో యింకా నిర్బంధించబడి వున్నారని సమితి ప్రతినిధి నిన్న ప్రకటించారు.

సమితికి చెందిన మరి 16 మందికూడా అదే శిబిరంలో బంధితులై వున్నారు వీరిలో అధికులు స్వీడెన్ దేశస్థులు.

నెహ్రూపై లండన్ మేయర్ విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 7: బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్‌ను ఖైదులో పెట్టటంపై ప్రధాని నెహ్రూ వెల్లడించిన అభిప్రాయాలను లండన్ మేయర్ విమర్శించినందుకు బ్రిటిష్ ప్రభుత్వం విచారాన్ని వెల్లడించింది.

ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్త అడిగిన ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ ఈ సంగతి తెలియజేశారు.

లండన్ మేయర్ కలకత్తాలో చేసిన విమర్శనుగురించి లండన్లోని మన ప్రతినిధి బ్రిటిష్ మంత్రిని ప్రస్తావించారనీ, దానిమీదట బ్రిటిష్‌మంత్రి తమ ప్రభుత్వంతరఫున విచారం వెల్లడించారనీ శ్రీ నెహ్రూ తెలిపారు.

ఉత్తర మండలంచే 3 వికెట్లకు 91

జలంధర్, డిశంబరు 8: ఉత్తర మండలం, ఎమ్. సి. సి. లకు నేడక్కడ క్రికెట్ పోటీ ప్రారంభమైంది.

ఉత్తర మండలం "లంచ్" వేళకు మూడు వికెట్ల నష్టానికి 91 పరుగులు గావించింది. విజయ మెర్చంట్ 49 పరుగులు చేసి ఔట్ కాలేదు.

మద్రాసు, డిసెంబరు 8: సాధారణ ఎన్నికలకు మద్రాసు నగరంలో సుమారు వెయ్యి పోలింగ్ కేంద్రాలు వుంటాయి. ఈ కేంద్రాలలో 5 వేల మంది సిబ్బంది పనిచేస్తారు. మద్రాసు నగరంలో 10 శాసనసభ స్థానాలు, రెండు లోక్ సభ స్థానాలు ఉన్నాయి.

హంతకుని కోసం పోలీసుకుక్కల వేట

నగరంలోని మురికివాడల గాలింపు: ఇద్దరు వ్యక్తుల అరెస్టు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 8:— శ్రీమతి సూర్యనారాయణమ్మను హత్యచేసి పారిపోయిన ఆగంతకుని జాడ కనిపెట్టడానికి మద్రాసునుంచి ఇక్కడికి ప్రత్యేకంగా రప్పించబడిన ఒక పోలీసు కుక్క దర్యాప్తు ప్రారంభించింది.

డిసెంబరు 5 వ తేదీన శ్రీమతి సూర్యనారాయణమ్మను ఆమె స్వగృహంలో ఎవరో క్రూరంగా హత్యచేసి, రు 1500 ల విలువగల నగా నట్రా పట్టుకుపోయిన సంగతి పాఠకులకు విదితమే.

పోలీసుకుక్క మొదట హత్యజరిగిన ప్రదేశాన్ని వాసనచూసి, అక్కడనుంచి అనేక ప్రాంతాలకు వెళ్ళింది. జుమురాత్ బజార్ వద్దనున్న మురికివాడ చుట్టూ తిరిగి, అప్పర్ గంజ్ పోలీసు స్టేషనుకు దారితీసింది. పోలీసుస్టేషన్ వెనుకద్వారంగుండా శివాల్ని వెంచే చోటికి సరాసరి వెళ్ళింది. అక్కడవున్న రిఫ్రిజిరేటర్ యొక్క అరలను ముట్టేలో వాసనచూసింది అందులో శ్రీమతి సూర్యనారాయణమ్మ మృతిచెందిన వుంచారు. ఈ పేటలో ఇద్దరు వ్యక్తులను వాసన చూసి, పోలీసు కుక్కలు పసికట్టాయని తెలుస్తోంది. విచారణకు వారిద్దరిని నిర్బంధంలో వుంచారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ వాయకత్వాన దర్యాప్తు ఉదయం 5 గంటలకు ప్రారంభమయి సం. 11-30 కు అంతమయింది. సుమారు 20 మైళ్లు తిరిగారు. ఈ పేటవల్ల కలిగేఫలితాలు లాభదాయకంగా వుంటాయని పోలీసులు ఖచ్చితంగా చెప్పలేక పోయినప్పటికీ, కుక్కలు వెళ్లడించిన కొన్ని అంశాలు ఆశాజనకంగానే వున్నట్లు సంతృప్తి వెల్లడిస్తున్నారు.

శ్రీమతి సూర్యనారాయణమ్మ మృతిదేహాన్ని అంత్యక్రియలకొరకు ఆమె గృహానికి పంపించివేశారు.

డిప్యూటీకమీషనర్ శ్రీ ఆర్. కె. మునిస్వామి, అసిస్టెంటుకమీషనర్ శ్రీ ఆర్. వి. సుబ్బారావు ఆధ్వర్యంక్రింద క్రియమ్‌బాంచి పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఫిడ్రతికై భారత్‌కు వస్తామని గోవా పౌరుల అభ్యర్థన

సంపూర్ణ రక్షణకు ప్రభుత్వం హామీ: ఆజాద్ గోమంతక్ దళం ఉద్యమం

బొంబాయి, డిసెంబరు 8:

అధికార వర్గాలద్వారా యిక్కడకు అందుతున్న వార్తలను బట్టి పోర్చుగల్ పలసలలో ప్రజలకు రక్షణ భద్రతలు దుర్భర మవుతున్నందున అనేకులు సరిహద్దులుదాటి భారత్‌లోకి వస్తున్నట్లు తెలుస్తున్నది. గోవానుంచి ఎవరైనాభారత సరిహద్దులలోకి రాగోరినట్లయితే వారికి భారత్ తగిన రక్షణ యివ్వగలదని, అందుకు హామీ ఇచ్చిందని తెలియవచ్చింది.

పై విషయాలనుగురించి పూర్తి వివరాలు రాలేదుగాని "ఫిడంతిపాడి" గ్రామంలోని ప్రజలు తాము సరిహద్దులను దాటివస్తామని తెలుపుతున్నట్లు యిక్కడకు వార్తలువచ్చేయి.

కల్లోల పరిస్థితి: ఆజాద్ దళ నాయకుని ప్రకటన

బెల్గాం, డిసెంబరు 8: గోవాలోని ఆజాద్ దళం స్వచ్ఛందసైనికులు అక్కడ చాలామందికు వార్తా ప్రసార సాధనాలను గల్లంతుచేశారని, అనేక చోట్ల, టెలిగ్రాఫ్ తీగలను తెంపేశారనీ, పాలుగువంతెనలను పేల్చేశారనీ తెలుస్తున్నది.

ఆజాద్ గోమంతక్ దళం యుద్ధమండలి సమావేశంలో పాలాల్ నేందుకు వెళ్ళి తిరిగి బుధవారంనాడు వచ్చిన శ్రీ లావండే తెలిసినదాన్నిబట్టి 'కోనా కోనా' లోను మాపుకొ జిల్లాలోను పాలుగు వంతెనలను పేల్చేశారు.

"సాల్జార్ దురంత పాలనను అంతం చేయడానికి డిసెంబర్ నాలుగున "మాపుకొ"లో అత్యావసరంగా సమావేశమైన ఆజాద్ గోమంతక్ దళం యుద్ధ మండలి తీర్మానించింది. విస్తృతమైన విప్లవం ద్వారా సాలాజార్ పాలనను తుదముట్టించాలని" నిర్ణయం జరిగింది అని శ్రీ లావాన్డే చెప్పారు.

ఈ మండలి సమావేశం గోవాలోకి ఒక నిర్దిష్ట పథకం రూపొందించడానికి జరిగింది. అంజిదీవ్ వద్ద జరిగిన దురంతమైన కాల్పులవల్ల మండలి చాలా తీవ్ర వైఖరిని చూపిస్తున్నది. వాటిదృష్ట్యా గోవావిముక్తి సత్వరం అవ్వాలన్న నిర్ణయానికి యీమండలి వచ్చింది.

ఈ మండలిలోగల 500 మంది గోవావాసులుకాని సభ్యులు పోర్చుగల్‌తో పోరాటానికి సిద్ధంగా వున్నారని శ్రీ లావాన్డే చెప్పారు.

ఇంతవరకూ దళం తాలూకు 15 నుండి కార్యకర్తలు అరెస్టు అయ్యారు. వీరిలో కొంతమంది గోవా ఉద్యమనాయకులు భారత్‌కు, పారిపోవడానికి తోడ్పడుతూ అరెస్టు అయ్యారు.

పథక రచన

రాజకోట్, డిసెంబరు 8: పోర్చుగీసు పాలననుంచి దయ్యూపు విముక్తి సాధించేందుకు అహింసాపద్ధతులలోను, ఇతరతానూ, కూడా ఆచరణయోగ్యమైన కార్యక్రమం గురించి తుదినిర్ణయం 10 వ తేదీన ఉదా అనేచోట జరుగుతుందని దయ్యూ విమోచన సంఘ కన్వీనరు శ్రీ చిమెన్ మెహతా ప్రకటించారు.

న్యూఢిల్లీ డీలక్సు రైలు రద్దు

మద్రాసు, డిసెంబరు 8: ఇవాళ సాయంత్రము ఇక్కడనుండి బయలుదేరవలసిన డీలక్సు రైలును రద్దుచేశారు. ఢిల్లీ నుండి వస్తున్న గ్రాండ్ ట్రంకు ఎక్స్‌ప్రెస్ 6 గంటలు ఆలస్యముగా నడుస్తోంది.

కొత్తపాకింగులో 'ఆస్ప్రో'

మురాసు, డిసెంబరు 8: తలనొప్పి, పంటినొప్పి, వళ్ళునొప్పులు, జలుబు, కైత్యిభారములాంటి చిన్నచిన్న రుగ్మతలవల్ల ప్రతి సంవత్సరాలు అమూల్యమైన కోలలు ఎంతో వృథా అవుతూ ఉంది. వీటి అన్నిటికీ విరుగుడు ఒకే ఒకమందు వుంది. అది 'ఆస్ప్రో.'

ప్రజారోగ్యమునకు 'ఆస్ప్రో' అవశ్యకతను నికలస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఆస్ప్రో ఉత్పత్తిదార్లు గుర్తించి నాణ్యమును, ప్రయోజనమును ఎక్కువ చేయుటకు నిరంతరం కృషిచేస్తున్నారు.

ఇప్పుడు నికోలస్ ఆఫ్ ఇండియా వారు నాణ్యతతోనుము జరుగుతున్న అన్వేషణలో మరొక అడుగు ముందుకు వేశారు. సులాబీరంగు ధూమవర్ణము గలిగిన గాలి దూరుటకు వీలులేని సెలోఫేన్ కాగితములో పొట్లము కట్టుతున్నారు. ఇందువలన మందు చెడిపోకుండా ఎక్కువకాలము నిల్వవుంటుంది. ఈసారి 'ఆస్ప్రో' కొనేటప్పుడు కొత్త పాకింగ్ లోవున్నది ఇవ్వమని అడగండి. నికోలస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు కృపనపాలు లను వాకులాక్సును కూడా తయారుచేస్తారు.

నాగ విద్రోహి ఫిజీకు బ్రిటిష్ పౌరస్వత్వం

న్యూఢిల్లీ, డిసెంబరు 7: ఇంగ్లాండులో తలదాచుకున్న నాగాతిరుగుబాటు ఫిజీకు బ్రిటిష్ ప్రభుత్వ తన పౌరస్వత్వంయిస్తూ ఆదేశంలో పన్నెండు మాసాల నివాసం ఏర్పరచుకున్న భారతీయునిగా అతణ్ణి గుర్తించింది. ఇందుకు ఫిజీ అభ్యంతరం చెప్పాడట. ఈనైనం చేసేం రాజ్యసభలో శ్రీ నెహ్రూ వెల్లడిచేశారు.

అంతకు పూర్వమే డా॥ కేస్కరి శ్రీ రామారెడ్డికి సమాధానం చెప్పుతూ బ్రిటిష్ ప్రభుత్వం భారత్‌కు ఫిజీలో 12 మాసాలు భారతీయునిగా అక్కడ వున్నట్లు ఖరారైన పిదప అతనికి బ్రిటన్ పౌరస్వత్వంయిచ్చిందని తెలియజేసినట్లు చెప్పారు.

శ్రీ నెహ్రూ "భారతప్రభుత్వం ప్రస్తుతం మాకు ఫిజీను స్వాధీనంచేయమని అడగలేదుగాని, అతిగాడు తప్పించుకుపోయిన నేరస్థుడని మాత్రం బ్రిటన్‌కు తెలియపరిచిందని" చెప్పారు. ఇందువల బ్రిటన్ భారత్‌కు ఫిజీలోకు బ్రిటన్ పౌరస్వత్వం యివ్వడంపట్ల అభ్యంతరంలేదని అనుకున్నా అనుకోవచ్చునని" ఆయన కుంజ్రూ వేసిన ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

రుండు
బాలశులారక
గ్రైప్ మిక్స్చర్
శిశువులకు వరప్రసాదం
50 ఏళ్ల నుండి జయప్రదంగా గుణకరమైన గ్రైప్ మిక్స్చర్
BAL
రుండు ఫార్మస్యూటికల్ వర్క్సు లి., గోఖలె రోడ్, కోర్, బొంబాయి-28
స్టాకిస్టులు: మెసర్సు. దామోదర్ & కో., 113, సైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు-3
మెసర్సు. సౌరాష్ట్ర మెడికల్ స్టోర్స్, 14/342, మిల్ రోడ్డు, కోయంబత్తూరు

కొత్త పాదుపైన సబ్బు
ఇరాస్మిక్ లేదర్ షేవింగ్ క్రీమ్
మీ సొమ్ముకు ఎక్కువ విలువ నిచ్చును!
Erasmic
LATHER SHAVING CREAM
ECONOMY
ప్రముఖ పురుషులు ఇరాస్మిక్‌తో రోజూ క్షౌరం చేసుకుంటారు
ESC. 10-X48 TL
లండన్‌లోని ఇరాస్మిక్ తరపున హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారు తయారుచేసి ప్రచురించినది.

ఊరుగు



పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాదు, డిసెంబరు7: కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ జనవరి 1 వ తేదీన 22 వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరుపుతారు.

రాజధానిలో ప్రతివిడుదలకే ఈప్రదర్శనం ఫిబ్రవరి 10 వ తేదీవరకు జరుగుతుంది.

గుంటూరుజిల్లా మహిళాసభ

బాపట్ల, డిశంబరు 8: గుంటూరు జిల్లా మహిళాసభ డిశంబరు 10 వ తేదీన జరుగుతుందని ఆహ్వానసంఘం కార్యదర్శి శ్రీ ఓటూరి లక్ష్మీకాంతమ్మగారు వాస్తవ్యురాలు-సభకు అధ్యక్షురాలుగా, ప్రారంభికులుగా శ్రీమతి మూలే పెదకుమారి (ఎం. పి.), శ్రీమతి అడ్డపల్లి నిర్మలానందగార్లు వస్తున్నారనిమాత్రం ప్రకటించారు.

విశ్వవిద్యాలయాలకు అప్పుచేసే అధికారం

రాష్ట్ర చట్టాల సవరణ: బిల్లుకు పరిషత్తు ఆమోదం: ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల కుఒకే శాసనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 7 ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయచట్టం (సవరణ) బిల్లును రాష్ట్ర శాసనపరిషత్తు నేడు ఆమోదించింది.

ప్రస్తుత పద్ధతిలో రాష్ట్రంలోని ఉభయ ప్రాంతాలకు వేరువేరు చట్టాలు ఉండేవుదులు రెండింటికి ఒకేచట్టాన్ని ఏర్పాటుచేసే ఉద్దేశంతో యీబిల్లును తీసుకొనిరావటం జరిగింది.

ఈబిల్లును శాసనసభ ఇదివరకే ఆమోదించింది.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు యీ బిల్లును ప్రతిపాదించారు.

"విశ్వవిద్యాలయాలు, విద్యార్థి వసతిగృహాలను (హాస్టళ్లు) నిర్మించటానికి ఋణ సహాయం అర్థిస్తూ సంప్రతిస్తున్న ప్రతిపాదనలను యిప్పటివరకు విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంఘమే మంజూరుచేస్తూ వచ్చింది. అయితే ఆయాచట్టాలు తదితర శాసనచర్యల ద్వారా అప్పుచేయటానికి అధికారం లేని విద్యాసంస్థలకు వేటికి ఏ విధమైన ఋణాలను మంజూరు చేయరాదని యిప్పుడు సూచించటం జరిగింది." అని యీ బిల్లు పేర్కొంటున్నది.

విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయ సంఘంనుంచిగాని, భారత ప్రభుత్వం నుంచిగాని అప్పుచేయటానికి అధికారం సంక్రమింపజేసే ఎలాంటి నిబంధనగాని రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల చటాల్లో వేటిలోనూ లేదు. అందువల్ల యీ మూడు విశ్వవిద్యాలయాల చట్టాలను దీనికి అనుగుణంగా సవరించవలసివచ్చింది. విశ్వవిద్యాలయాల ఆర్థిక సంఘం సలహా యిచ్చింది.

సెనేట్ సభ్యులనుంచి ఒకరిని సెలెక్షన్ కమిటీకి ఎన్నుకోటానికి వీలుగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ చట్టంలోని 86 వ సెక్షన్ తాలూకు 6 వ క్లాజు అవకాశం కల్పిస్తున్నది. ఆంధ్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల చట్టాల్లో అలాంటి నిబంధన ఏదీ లేనందువల్ల శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ చట్టంలోని 86 వ సెక్షన్ 6 వ క్లాజును మినహాయించాలని నిర్ణయించబడ్డది.

ఈ సవరణ మూలంగా ఇప్పుడు యీ మూడు విశ్వవిద్యాలయాలు, తమ కార్యక్రమాలకోసం భారతప్రభుత్వం నుంచిగాని, విశ్వవిద్యాలయ ఆర్థిక సంఘం నుంచిగాని ఋణాలు చేయవచ్చు.

పారితోషిక పత్రాల కార్డులు దహనానికి బిలు; మండలి ఆమోదం

కింద టోలో శాసన మండలి పాతపత్రాల (రికార్డుల) నిర్వహణం చేయటానికి సంబంధించిన ఒకబిల్లును ఆమోదించింది. సమయానికి విద్యామంత్రి సభలో లేనందువల్ల సమాచార ప్రసారశాఖామంత్రి శ్రీ పి. రంగారెడ్డి యీ బిల్లును ప్రతిపాదించారు.

కృష్ణాజిల్లాలో రెండవపంట

88,218 ఎకరాలు కేటాయింపు

బందరు, డిశంబరు 6: కృష్ణాజిల్లాలో రెండవపంట కింద 88 218 ఎకరాలు కేటాయించారు. ఇరిగేషన్ డెవలప్‌మెంటుబోర్డు సమంబరు 30 జిల్లాకలక్టరు డాక్టరీ, రాష్ట్ర నీటిపారుదల అధ్యక్షతన సమావేశమై కొన్ని నిర్ణయాలు చేశారు.

రెండవపంటకు కేటాయించిన భూములలో మూడేరు ఛానెల్ 2వ డోసు క్రింద నందిగామ, జగ్గయ్యపేట తాలూకాకు 2,500 ఎకరాలు, బందరు కాల్వ క్రింద జంపని తాలూకాకు 19,286 ఎకరాలు, పోలవరాజు కాలువక్రింద బందరు కైకలూరు తాలూకాలకు 22,662 ఎకరాలు, కౌంటర్ కాల్వక్రింద24,602ఎకరాలు,బంటుమిల్లి కాల్వక్రింద 13,595 ఎకరాలు (బందరు, కైకలూరు తాలూకాలలో) కృష్ణా తూర్పుబ్యాంకు కాల్వక్రింద దివితాలూకాకు 5578 ఎకరాలు కేటాయించినట్టు తెలుస్తున్నది.

బాయిలర్ల కర్మాగారం

ఇంకా ఆలోచనలో వున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 7: ఆంధ్రప్రదేశ్‌లో భారీవిద్యుత్ పరికరాల కర్మాగారమును ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వమువారు నిశ్చయించారు.

80 కోట్లవరకు ఖర్చు అయ్యే ఈ కర్మాగారముకోసము హైదరాబాదు దగ్గర అవసరమైన స్థలము సేకరించారు.

ఇవాళ ఉదయం రాష్ట్ర శాసనసభలో ఈ విషయం తెలియజేస్తూ బాయిలర్ల కర్మాగారం స్థాపన విషయం ఇంకా భారతప్రభుత్వం వారి పరిశీలనలో వున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తెలియజేశారు. ఈ విషయమై రాష్ట్రప్రభుత్వము కేంద్రమునకు గట్టిగా విన్నవించివున్నారు.

కావలెను

మారీషస్ వాచీలకు ఆర్డర్లు తెచ్చు ఏజంట్లు & సేల్స్‌మెన్‌లకు కొక్కపు కమీషన్ రు. 17/- మరియు ఎక్కువ కమీషను, ప్రతీవాచీకి బహుమతి పత్రము ఒకటి ఉచితముగను ఇవ్వబడును. అనుభవము అవసరములేదు. ఉచిత కాటలాగునకు వ్రాయుడు.

Morison Watch Co., 232, D. Naoroji Rd., Fort, BOMBAY-1

సంపంగి

హెరాయిల్ - సెంట్ - బ్రిలియంటైన్

వీనిని కొన్నవారికి ఉచితముగా ఆకర్షణీయమైన క్యాలెండర్లు ఇవ్వబడును

శ్రీ శాయినాథ్ ఏజెన్సీస్

పోస్టు బాక్సు నెం. 2315, మద్రాసు - 3.

—L. R. Swami